# భోగాపురం వరకు మెట్రో..

*- గంటా సూచనకు మంత్రి నారాయణ సానుకూల స్పందన*

**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**

మెట్రోను మొదటి దశలోనే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు పొడిగించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన సూచనకు మున్సిపల్ మంత్రి పి.నారాయణ సానుకూలంగా స్పందించారు. మెట్రో అధ్యయనంలో భాగంగా వచ్చిన బృందాన్ని కొమ్మాది జంక్షన్ లో గంటా కలిశారు. కూర్మన్నపాలెం నుంచి కొమ్మాది వరకు మెట్రోను పరిమితం చేయడం వల్ల అనుకున్న లక్ష్యం నెరవేరదన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని దృష్టిలో ఉంచుకుని అక్కడ వరకూ మెట్రోను పొడిగించాలని చెప్పారు. మధురవాడ పరిసరాలు ఐటీ టూరిజం హబ్‌గా మారుతున్న నేపథ్యంలో ఉన్నతశ్రేణి ఐటీ నిపుణులకు, టూరిస్టులకు మెట్రో ఉపయోగపడుతుందని వివరించారు.



సాధ్యమైనంత త్వరగా మెట్రో ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకురావాలన్నారు. మూడేళ్లలో మెట్రో పట్టాలు ఎక్కించాలన్న గడువుకు తగ్గట్టు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. మెట్రో ఎండీ రామకృష్ణారెడ్డి, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వి.ఎం.ఆర్.డి.ఎ. కమిషనర్ తేజ్ భరత్ తదితరులతో గంటా మాట్లాడి పలు సూచనలు చేశారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



12..లో






విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త


# కొత్త అమావాస్య జాతర నిర్వహణకు చురుగ్గా సన్నాహాలు

*- నెల రోజులపాటు నిరంతరాయంగా జరగనున్న మహోత్సవాలు*

*- దగ్గరుండి అన్నీ తానై ఎమ్మెల్యే కొణతాల పర్యవేక్షణ*

**అనకాపల్లి మార్చి 15 (ప్రభాతవార్త)**



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతరనెల రోజుల ఎకదాటిగా నిర్వహించేందుకు చురుగ్గా సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం రాష్ట్రపండగగా ప్రకటించిన నేపద్యం లో ఈ జాతర మరింత విషిష్టతను సంతరించుకుంది. దీంతో జాతర మహోత్సవాలు దిగ్విజయానికి స్తానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నీ తానై ఆదివారం రోజంతా గడిపిపర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర పండుగ రెండో ఏడాది నెల రోజులు పాటు



అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అమ్మవారి ఆలయం ముస్తాబయింది. శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యంలోకొత్త అమావాస్య, ఉగాది మహోత్స వాలు భారీ స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేసామని దేవస్థానం ఛైర్మన్ పీలా నాగ శ్రీను మిగతా 8..లో

# గాజువాకలో మూడో నేత్రం మూత!

- జంక్షన్లలో పనిచేయని సీసీ కెమెరాలు
- నేరాల దర్యాప్తునకు తప్పని ఇబ్బందులు
- బీహెచ్‌పీవీ ప్రమాద దృశ్యాలు లభ్యం కాని వైనం



**గాజువాక, మార్చి 15,ప్రభాతవార్త**

నేరాలను పసిగట్టేందుకు, రోడ్డు ప్రమాదాల తీరును విశ్లేషించేందుకు పోలీసులు ఏర్పాటు చేసిన ఖమూడో నేత్రంఖి గాజువాకలో మూలకు చేరింది. నియోజకవర్గంలోని ప్రధాన జంక్షన్లలో లక్షల రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే కూడళ్లలో చాలా వరకు కెమెరాలు పనిచేయకపోవడంతో ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు కీలక ఆధారాలు సేకరించడం పోలీసులకు కత్తిమీద సాములా మారుతోంది.ఆధారాలు లేక దర్యాప్తునకు ఆటంకం తాజాగా ఆదివారం ఉదయం బీహెచ్‌పీవీ కూడలి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదమే ఇందుకు నిదర్శనం. టిప్పర్ లారీ సృష్టించిన బీభత్సంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఆ సమయంలో ప్రమాదం ఎలా జరిగింది? డ్రైవర్ తప్పిదమా లేక సాంకేతిక లోపమా? మిగతా 8..లో

# అట్టహాసంగా నూకాలమ్మ అమ్మవారికి బోనాలు ఊరేగింపు..

- మొక్కుబడి తీర్చుకున్న భక్తులు.. తరలివచ్చిన వేలాదిమంది మహిళలు.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలం లోని వేంపాడు గ్రామంలో ఆదివారం బోనాల ఊరేగింపు గ్రామానికి చెందిన కల్లేపల్లి చిన్నప్పలరాజు భార్య చంద్రావతి దంపతులు ఆధ్వర్యంలో అట్టహాసంగా వేలాది మంది మహిళలు నడుమ నిర్వహించారు. కొత్త అమావాస్య పండుగలను పురస్కరించుకుని, గ్రామదేవత నూకాంబిక అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పురవీధులలో బోనాలను ఊరేగించి అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి సుమారు 350 బిందెలతో జలాభిషేకం చేసి అమ్మవారికి మొక్కుబడులు చెల్లించారు. కుమార్తెలు సాయి లక్ష్మి, లత, మనవరాలు ప్రజ్ఞ లు ఈ బోనాల సమర్పణలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. గ్రామ పెద్దలు తో పాటు కల్లేపల్లి ,అయినంపూడి కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కమల్ బైద్‌కు ఘన సత్కారం

**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**



ఈస్ట్ పాయింట్ కోలనీ వద్ద గల బృందావనం పార్క్‌లో ఈస్ట్ షిరిడిసాయి వాకర్స్ క్లబ్ వారు డాక్టర్ కమల్ బైద్‌ని ఘనంగా సత్కరించారు. ఆ క్లబ్ కమిటీ వారు కమల్ బైద్ ని గత కొంత కాలం గా పార్క్‌ని సందర్శించాలని కోరిక మేరకు నేడు విచ్చేయడంతో పాటు 50 క్వాలిటీ కుర్చీలను కమల్ బైద్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ అడిషనల్ సెక్రటరీ జనరల్ మరియు ఆ క్లబ్ సభ్యులు ఐనటువంటి నండూరి రామక్రిష్ణ స్వాగతం పలుకగా, ఆ క్లబ్ వ్యవస్థపకులు, మరియు న్యావాది నరసింగరావు సారద్యంలో కమల్ బైద్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడు, క్లబ్ అధ్యక్షులు ఎం. సత్యన్నారాయణ, బంగార్రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ మహేష్, యోగా టీచర్ జయలక్ష్మీ, జ్యోతి కమల శ్రీ కమల్ బైద్ సేవలను కొనియాడారు. కమల్ బైద్ స్పందిస్తూ ఈ పార్క్ ఇక్కడ ఉన్న దేవతా వృక్షాలు తనను బాగా ఆకట్టు కున్నాయి అని తాను ఈ పార్క్ అభివృద్ధి కోసం మరియు కోలనీ వాసుల సౌకర్యం కోసం ఎటువంటి కట్టడాలు, కట్టడా నికైనా ముందుకు వస్తానని తెలిపారు. బాబా బజార్ నిర్వాహకులు శ్రీ రవి వారి భజన బృంవీద తో వచ్చి అందరికీ ప్రసాద వితరణ చేయడం చోటు చేసుకుంది. మురళి రాజు వందన సమర్పణ తో కార్యక్రమం ముగిసింది. అధిక సంఖ్య లో కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మందుగుండు సామాగ్రి పేలి భారీ పేలుడు

*- భయాందోళనలు పరుగులు తీసిన స్థానికులు*

*- సంఘటన స్థలాన్ని పరిశీలించిన గోపాలపట్నం సిఐ, ఎస్ఐ*

**విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త**



విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగిన భారీ పేలుడు స్థానికుల్లో తీవ్ర భయాందోళన కలిగించింది. విశాఖ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 89వ వార్డు ఆదర్శనగర్, ఎర్రచెరువు రజక కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం ప్రకారం, రజక వీధిలో ఉన్న ఒక భవనంలో కొంతకాలంగా అనుమతి లేకుండా మందుగుండు సామగ్రి తయారీ జరుగుతున్నట్లు అనుమానాలు ఉన్నాయి. ఆదివారం అకస్మాత్తుగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పేలుడు శబ్దం దూర ప్రాంతాల వరకు వినిపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పేలుడు సంభవించిన వెంటనే ఆ భవనంలో మంటలు చెలరేగాయి. అయితే మిగతా 8..లో

# రాజ్యసభ రేసులో విజయ్

- టిడిపి అధిష్టానం మొగ్గు..?
- విషయ పరిజ్ఞానం అనర్గల వాగ్ధాటి విజయ్ ప్లస్ పాయింట్స్
- టిడిపి పట్ల నిబద్ధత భయమెరుగని నేతగా గుర్తింపు



**విశాఖపట్నం, ప్రభాతవార్త**

చింతకాయల విజయ్..ఇప్పుడు ఈ పేరు తెలుగుదేశం పార్టీ లో గత కొన్ని రోజులుగా రాజకీయ చర్చలకు పెట్టింది పేరుగా మారింది. దీనికి కారణం రాజ్యసభ ఎంపీ అభ్యర్థుల ఎంపికలో, టిడిపి అధిష్టానం విజయ్ పేరును కూడా పరిశీలించడమే. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల విజయ్ ప్రస్తుత రాజకీయాల్లో ఒక యువ సంచలనం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తూర్పార బట్టడంలో విజయ్ చేసే ప్రసంగాలు వ్యాఖ్యలు డైనమెట్లుగా పేలుతాయ్. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని సమయంలో ఆ పార్టీకి తన మాటల తూటాలతో జవసత్వాలు కల్పించారు. తండ్రి అయ్యన్నపాత్రుడు తో పాటు విజయ్ చేసిన కృషి తెలుగుదేశం పార్టీలో బలమైన నేతగా ఎదగడానికి గుర్తింపు తెచ్చుకోవడానికి దోహద పడింది. సాధారణంగా ఎక్కడైనా తండ్రికి తగ్గ తనయుడు అని పోలుస్తారు. కానీ విజయ్ విషయంలో మాత్రం రాజకీయ వ్యూహ, ఎత్తుగడల్లోనూ తండ్రిని మించిన తనయుడుగా రాజకీయ పరిశీలకులు చెబుతుంటారు. చిన్న వయసులోనే ఒక జాతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశంకు రాష్ట్రస్థాయి ప్రధాన కార్యదర్శిగా నియమితులు కావడాన్నీ బట్టే రాజకీయంగా విజయ్ శక్తి సామర్థ్యాలను అంచనా వేయవచ్చు. విజయ్ జన్మించే సమయానికే అయ్యన్నపాత్రుడు తెలుగుదేశం పార్టీలో కీలకమైన నాయకుడిగా ఉన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా ,మంత్రిగా, ప్రస్తుతం స్పీకర్ గా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నుంచి అదే పార్టీలో కొనసాగుతున్నారు. అందుకే విజయ్ చిన్నతనం నుంచే తెలుగుదేశం పార్టీ జెండా చూస్తూ పెరిగానని, మిగతా 8..లో

# పట్టణాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- మౌళిక వసతుల అభివృద్ధికి పెట్టుబడుల సమీకరణ కీలకం
- జూన్ నాటికి 2.60 లక్షల గృహాల పూర్తి లక్ష్యం
- విశాఖ మెట్రో సాంకేతిక ప్రక్రియలు త్వరలో పూర్తి
- మూడు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ పూర్తికి చర్యలు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడి



**విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి పెట్టుబడులను సమీకరించడం, పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్ని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ ఓ హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో యూవిన్ (అర్బన్ ఇన్వెస్మెంట్ విండో) కార్యక్రమం కింద ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల ప్రతినిధులతో ప్రాంతీయ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులను క్యాపిటల్ మార్కెట్ల ద్వారా సమీకరించడం, మున్సిపల్ బాండ్లు, ఇతర పెట్టుబడి అవకాశాలను వినియోగించడం వంటి అంశాలపై ఈ వేదికలో చర్చలు మిగతా 8..లో

# అభివృద్ధి..సంక్షేమం కూటమితోనే సాధ్యం

- 64వ వార్డులో రూ. 11 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, మార్చి 15, ప్రభాతవార్త**

జీవీఎంసీ 64వ వార్డు పరిధిలో సుమారు రూ. 11 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదివారం శంకుస్థాపన చేశారు. డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజుతో కలిసి ఆయన పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ముందుగా గొడ్డువానిపాలెంలో రూ. 40 లక్షలతో నిర్మించిన మినీ కల్యాణ మండపాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో నిర్మించనున్న సామాజిక భవనానికి భూమిపూజ చేశారు. ప్రధానంగా గంగవరం గ్రామంలో రూ. 8 కోట్లతో చేపట్టనున్న పెదగంట్యాడ గంగవరం ప్రధాన రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మత్స్యకార గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తోందని, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని తెలిపారు. రహదారుల విస్తరణతో ఈ ప్రాంతాల రూపురేఖలు మారనున్నాయని, గంగవరం పోర్టు కాలుష్య నియంత్రణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. డిప్యూటీ మేయర్ గోవిందరాజు వార్డు అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో కూటమి నేతలు ప్రసాదుల శ్రీనివాస్, కోన తాతారావు, గడసాల అప్పారావు, జ్యోతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలుగువారి తొలి పండగ ఉగాది

*- సమాజ సేవలో మహిళల పాత్ర ఎనలేనిది*

*- ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ విశాఖ జోన్ అధ్యక్షులు పి శోభన్ ప్రకాష్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్*



**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**

తెలుగువారి తొలి పండుగ ఉగాది అని దానిని యావత్ తెలుగు ప్రజలందరూ సంతోషంగా జరుపుకుంటారని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ విశాఖ జోన్ అధ్యక్షులు పి శోభన్ ప్రకాష్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ అన్నారు. నగరంలోని ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ విశాఖపట్నం జోన్ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సరం ఉగాది సంబరాలు, మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సందర్భంగా విశాఖ జోన్ అధ్యక్షులు శోభన్ ప్రకాష్ మాట్లాడుతూ ఉగాది పండుగ అంటే అచ్చమైన తెలుగు వారి పండుగని అన్నారు. ఈ సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖఃసంతోషాలు జీవించాలని అభిలాషించారు. రాష్ట్ర మాజీ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్ మిగతా 8..లో

## ప్రజావసరాలకనుగుణంగా
# పట్టణాల్లో మౌళిక వసతుల విస్తరణ

- స్థానిక సంస్థలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా చర్యలు
- కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఆర్. కటికితాల

**విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త:**



పట్టణ స్థానిక సంస్థలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర గృహ, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఆర్. కటికితాల పేర్కొన్నారు. పట్టణాభివృద్ధికి అవసరమైన మౌలిక నిధులను సమీకరించడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. దేశంలో వేగంగా పెరుగుతున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకొని పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులను సమీకరించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆదివారం నగరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పలు అంశాలని వెల్లడించారు. పట్టణ గృహ నిర్మాణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మిగతా 8..లో

# సిగ్నల్ వద్ద మృత్యుఘోష

- టిప్పర్ బీభత్సానికి ఇద్దరు బలి
- మరొక ద్విచక్ర వాహన దారుడు పరిస్థితి విషమం
- కారులో ఉన్న వారు సేఫ్...

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**



రక్తంతో తడిసిన రహదారి.. చెల్లాచెదురుగా పడి ఉన్న వాహన భాగాలు.. కళ్లెదుటే ఆవిరైన ప్రాణాలు.. గాజువాక పోలీస్టేషన్ పరిధి బీహెచ్‌పీవీ కూడలి వద్ద ఆదివారం ఉదయం 8గం లకు చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదం చూపరుల గుండెల్ని పిండేసింది. నియంత్రణ కోల్పోయిన ఓ టిప్పర్ మృత్యుశకటంలా దూసుకొచ్చి, సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వాహనాలను ధ్వంసం చేయడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. కుమార్తె కళ్లెదుటే తండ్రి మృతి.. గాజువాక పరిధి శ్రీనగర్ దిబ్బపాలెం ఆర్ హెచ్ కాలనీలో కుటుంబంతో నివాసంఉంటూ గాజువాక వరుణ్ మోటార్స్ సంస్థ లో సూపర్‌వైజర్ గా విధులు నిర్వహిస్తున్న కోరాడ రామకృష్ణ (49) తన కుమార్తె స్వప్నతో కలిసి ద్విచక్ర వాహనం (ఏపీ 31సి జెడ్ 3405)పై సింహాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పదో తరగతి పరీక్షలు రాయనున్న తండ్రిని దీవించమని కోరుతూ దైవదర్శనానికి వెళ్తుండగా, టిప్పర్ రూపంలో మృత్యువు కబళించింది. కుమార్తె స్వప్న కుడివైపు పడిపోయి ప్రాణాలతో బయటపడగా, తండ్రి రామకృష్ణ లారీ చక్రాల కింద పడి దుర్మరణం చెందారు. కళ్లెదుటే తండ్రి విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ బాలిక రోదించిన తీరు స్థానికులను కన్నీరు పెట్టించింది. మిగతా 8..లో

# ఐటీ హబ్‌గా విశాఖ

- కాపులుప్పాడలోని గ్రేహౌండ్స్ భూములు!

**(ప్రభాతవార్త విశాఖపట్నం)**

విశాఖలోని కాపులుప్పాడ వద్ద ఉన్న సుమారు 300 ఎకరాల గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రాన్ని విజయనగరం జిల్లా కొత్తవలస మండలం నెల్లి (రెల్లి) గ్రామం సమీపానికి తరలించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్కడ గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం కోసం ఇప్పటికే సుమారు 516 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ తరలింపుతో విశాఖ తీర ప్రాంతంలోని అత్యంత విలువైన భూమి ఇప్పుడు అభివృద్ధి పనులకు అందుబాటులోకి రానుంది.300 ఎకరాల్లో ఐటీ సెజ్, డేటా హబ్..కాపులుప్పాడలో ఖాళీ అయ్యే ఈ 300 ఎకరాల ప్రైమ్ కోస్టల్ భూమిని ఒక భారీ ఐటీ సెజ్ మార్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ), డేటా హబ్ లు, ప్రముఖ ఐటీ కంపెనీలకు స్థలాలు కేటాయించనున్నారు. విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి ఐటీ గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ ప్రాంతాన్ని మాస్టర్ ప్లాన్లో భాగంగా అభివృద్ధి చేయనున్నారు.పెట్టుబడుల వెల్లువ, ఉపాధి..భోగాపురం విమానాశ్రయానికి సమీపంలో ఉండటం, మెరుగైన కనెక్టివిటీ కారణంగా ఈ ఐటీ హబ్పై దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. గూగుల్ వంటి సంస్థలు ఇప్పటికే ఈ ప్రాంతంపై దృష్టి సారించాయని సమాచారం. ఈ ప్రాజెక్టు పూర్తయితే వేల సంఖ్యలో ఐటీ నిపుణులకు ఉపాధి లభించడమే కాకుండా, ఉత్తరాంధ్ర ఆర్థిక ముఖచిత్రం గణనీయంగా మారుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



మొదటి పేజీ తరువాయిలు

## రాజ్యసభ రేసులో విజయ్

ఆ జెండా కప్పుకునే పోతానని తరచూ రాజకీయ సభల్లో వ్యాఖ్యానిస్తూ ఉంటారు. విజయ్ కి తెలుగుదేశం పార్టీ అంటే అంత పిచ్చి. ఈ పిచ్చి తోనే అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేయాలని మూడుసార్లు టికెట్ ను ఆశించారు. అయితే విజయ్ టికెట్ ఆశించిన ప్రతిసారి, తెలుగుదేశం పార్టీకి రాజకీయ అవసరాలో, పొత్తులు కారణంగానో అనకాపల్లి ఎంపి స్థానం వలసనేతలకు కేటాయిస్తున్నారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన విజయ్ కి మాత్రం టికెట్ దక్కటం లేదు. అయినా నిరాశ పడలేదు. తండ్రి రాజకీయ వారసత్వం తో పాటు, తన రాజకీయ ఎదుగుదలకు తనే బాటలు వేసుకున్నాడు. చిన్న వయసులోనే మాకవరపాలెం మండలంలో నిర్మాణమైన, పయనీర్ కంపెనీ నిర్వాసితులు, రైతాంగం సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా సుమారు 100 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించారు. విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయానికి పాదయాత్రగా చేరుకొని వినతి పత్రాన్ని అందజేశారు. తండ్రి అయ్యన్నపాత్రుడు ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పోషించిన రాజకీయ పాత్ర వెనుక విజయ్ రాజకీయ వ్యూహాలు తెలివితేటలు ఉన్నాయి. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ప్రస్తుతం మంత్రిగా ఉన్న నారా లోకేష్ ను నర్సీపట్నం తీసుకువచ్చారు. పోలీసులు ర్యాలీకి నిరాకరించారు. అయినా పాదయాత్రగా సభా ప్రాంగణానికి తీసుకెళ్లి, తొలిసారిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పైన తీవ్రస్థాయిలో లోకేష్ నర్సీపట్నం నుంచి విమర్శల జడవానను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ క్యాడర్లో నిస్తేజం అలముకున్న సమయంలో తన తండ్రి అయ్యన్నపాత్రుడు తో తరచూ మీడియా సమావేశాలు ద్వారా, వీడియో మాటల ద్వారా జగన్మోహన్ రెడ్డిని ఎండగట్టడంలో విజయ్ పాత్ర వెలకట్టలేనిది. ఫలితంగా తీవ్రమైన నిర్బంధం, ఇబ్బందులు, చివరికి ఇంటిని కూలగొట్టుకోవడం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో కష్టాలను ఎదుర్కొన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకొని ఉన్న కుటుంబం వీరిది. పార్టీ టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా పార్టీ కోసమే పని చేస్తున్నారు. తనకు ఇష్టమైన ఎంపీ పదవిని కోరుకుంటున్నారు. ప్రస్తుతం రాజ్యసభ ఎన్నికలు జరుగనున్న తరుణంలో మూడుసార్లు అనకాపల్లి ఎంపీ టికెట్టు దక్కకపోవడంతో, ఈసారి రాజ్యసభ టికెట్ కచ్చితంగా లభిస్తుందని తెలుగుదేశం పార్టీ రాజకీయ వర్గాలలో విజయ గురించి చర్చ జరుగుతున్నది. విజయ్ లాంటి యువ నేతకు రాజ్యసభ ఇస్తే తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న కుటుంబానికి న్యాయం చేసినట్టు అవుతుందని రాజకీయ పరిశీలకులు కూడా అంటున్నారు. తెలుగుదేశం పార్టీతో అయ్యన్న కుటుంబానికి విడదీయరాని బంధం ఉంది. కుటుంబం మొత్తం పార్టీలో ఉంటూ, ఆ పార్టీ కోసమే పని చేస్తారు. పార్టీ కష్టకాలంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చిన సమయంలో, రాజకీయ దురంధరుడు లాంటి అయ్యన్నపాత్రుడు సతీమణి పార్టీని కాపాడుకోవడానికి కౌన్సిలర్ గా పోటీ చేశారు. ఆయన తనయుడు రాజేష్ కూడా కౌన్సిలర్ గా పోటీపడ్డారు. గెలిచారు. ఈ నిర్ణయం అప్పట్లో రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ఎన్నో రాజకీయ శిఖరాలను చూసిన అయ్యన్నపాత్రుడు కుటుంబీకులు కౌన్సిలర్లుగా పోటీ చేయడం ఏమిటని చాలామంది అప్పట్లో గుసగుసలాడుకున్నారు. కానీ కష్ట కాలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలంటే కిందిస్థాయి నుంచి పోటీకి సిద్ధపడాలని అప్పట్లో విజయ్ తీసుకున్న నిర్ణయం, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సీపట్నం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి బాటలు వేసింది. అయ్యన్నపాత్రుడుతో సమకాలీకులుగా, తెలుగుదేశం పార్టీలో కొనసాగిన ఎంతోమంది నాయకుల, సోదరులు, వారసులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా టికెట్లు పొందారు. ఒకే కుటుంబంలో రెండు పదవులు కూడా అనుభవిస్తున్న కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో ఉన్నాయి. కానీ అయ్యన్నపాత్రుడు కుటుంబంలో మాత్రం ఇప్పటివరకు ఒక అయ్యన్నపాత్రుడు మినహా, మరే కుటుంబ సభ్యుడుకు ఎమ్మెల్యేగా కానీ, ఎంపీగా కానీ తెలుగుదేశం పార్టీ అవకాశం ఇవ్వలేదు. అయినా కుటుంబం మొత్తం పార్టీలోనే కొనసాగుతూ, తెలుగుదేశం పార్టీ జెండా కప్పుకునే పోతామని తరచుగా కార్యకర్తలు సమావేశాల్లోనూ, బహిరంగ సభల్లోను చెబుతుంటారు. తెలుగుదేశం పార్టీ పట్ల వీరి కుటుంబానికి ఉన్న నిబద్ధతకు ఈ వ్యాఖ్యలే నిదర్శనం. ముఖ్యంగా విజయ్ లోకేష్ సన్నిహితుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలకు విజయ్ అంటే ఒక ధైర్యం. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉంటారు. అవసరం అని చేయి చాచిన వారికి ఆర్థిక అవసరాలకు గుప్త దానాలు చేయడంలో విజయ్ ది అందివేసిన చెయ్యి. ఎంతోమందికి లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినా, ఆ విషయాన్ని లబ్ధి పొందినవారు చెప్పాలి తప్ప, విజయ్ చెప్పుకోరు. అందుకే విజయ్ అంటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఒక అభయం. విజయ్ లాంటి అనర్గళమైన వాగ్దాటి, అనేక అంశాలపై ఉన్న అపారమైన విషయ పరిజ్ఞానం, రాజకీయ ఎత్తుగడల్లో, ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేయడంలో, విజయ్ అనుసరించే రాజకీయ విధానం ఇవన్నీ తెలుగుదేశం పార్టీకి ప్లస్ పాయింట్లుగా రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. విజయ్ లాంటి యువనేతను రాజ్యసభకు ఎంపిక చేస్తే, తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్రలో మరింత బలపడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా. తెలుగుదేశం పార్టీ అధినాయకత్వం సైతం విజయ్ పేరును రాజ్యసభకు పరిశీలిస్తున్నట్టుగా తెలుస్తున్నది. కొద్ది రోజుల్లోనే ఇందుకు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని పరిశీలకులు చెబుతున్నారు.

## పట్టణాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

జరుగుతున్నాయని చెప్పారు. పట్టణ స్థానిక సంస్థలు అభివృద్ధి ప్రాజెక్టులను రూపొందించడంలో, ఆర్థిక వనరులను సమీకరించడంలో ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేందుకు ఈ తరహా వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నీటి సరఫరా, పారిశుద్ధం, రవాణా, గృహ నిర్మాణం వంటి కీలక రంగాల్లో బ్యాంకబుల్ ప్రాజెక్టులను సిద్ధం చేయడానికి సాంకేతిక, ఆర్థిక మార్గదర్శనం అందుతుందని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభమైన గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఆలస్యం జరిగినప్పటికీ, వాటిని పూర్తి చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో సుమారు 20 వేలకుపైగా గృహాలు నిర్మాణ దశలోనే నిలిచిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ గృహ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే వేలాది ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, జూన్ నెలాఖరు నాటికి సుమారు 2.60 లక్షల గృహాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో 90కు పైగా మున్సిపాలిటీలు, 9 మున్సిపల్ కార్పొరేషన్లు ఉన్నాయని, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు పరిమితంగా ఉన్న నేపథ్యంలో ఆస్తుల వినియోగం, ఆదాయ వనరుల విస్తరణ వంటి మార్గాలను అన్వేషిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్లకు జాయింట్ కలెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించామని చెప్పారు. విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై "రైడర్స్" సంస్థ అధ్యయనం చేస్తోందని, రెండు నెలల్లో ఆ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. అనంతరం పనులను వేగవంతంగా చేపట్టి మెట్రో ప్రాజెక్టును మూడు సంవత్సరాల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్ తరహాలో విశాఖపట్నానికి సెమీ రింగ్ రోడ్ అభివృద్ధి చేయడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు ఈ ప్రాజెక్టును వీఎంఆర్‌డీఏ పరిశీలిస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ప్లాన్‌లో ప్రతిపాదించిన ఒక రహదారి నిర్మాణానికి అటవీ భూమి అడ్డంకిగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో చర్చించి సమస్యను పరిష్కరించినట్లు మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వం సెంటు భూమి కేటాయింపుల విషయంలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయని, దీనిపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోందన్నారు. అయితే విచారణ కారణంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం ఉండదని మంత్రి స్పష్టం చేశారు.

## తెలుగువారి తొలి పండగ ఉగాది

మాట్లాడుతూ ముందుగానే ఉగాది వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మన సంస్కృతి , సాంప్రదాయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తదుపరి విభిన్న రంగాల్లో విశేషాలు అందించిన మహిళలను సత్కరించి, సన్మానించారు .తదుపరి పంచాంగ శ్రవణం రాబోయే ఏడాది విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ వైస్ చైర్మన్లు జి .శివకుమార్, పవన్ కార్తీక్, ఉమెన్స్ వింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీవల్లి, వైస్ చైర్మన్ వాణిబాల, సభ్యులు జె సుబ్బారావు, గణేష్, పి ధర్మేంద్ర, సెక్రటరీ డాక్టర్ శ్రీనాథ్, జీవీ రవిరాజు, మహిళలు పాల్గొన్నారు.

## పట్టణాల్లో మౌలిక వసతుల విస్తరణ

పనిచేస్తున్నాయన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులను విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్, మెట్రో రైలు వంటి ప్రజా రవాణా ప్రాజెక్టులు ప్రజలకు ఎంతో ఉపయోగపడే బృహత్తర ప్రణాళికలని తెలిపారు. ఈ ప్రాజెక్టుల అమలులో ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధి కోసం సంప్రదాయ పద్ధతులతో పాటు క్యాపిటల్ మార్కెట్లు, మున్సిపల్ బాండ్లు, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు తదితర ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఈ దిశగా పట్టణ స్థానిక సంస్థలకు సాంకేతిక, ఆర్థిక మార్గదర్శనం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అర్బన్ ఇన్వెస్ట్‌మెంట్ విండో (యూ ఐ డబ్ల్యూ ఐ ఎన్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలకు మద్దతు అందించేందుకు 22 అర్బన్ ఇన్వెస్ట్ విండో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా పట్టణాభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన సాధ్యతా నివేదికలు, సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేయడం, పెట్టుబడులను ఆకర్షించే విధానాలపై మార్గనిర్దేశం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన ప్రాంతీయ సదస్సులో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల అధికారులు, నిపుణులు పాల్గొని పట్టణ మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల సమీకరణపై విస్తృతంగా చర్చలు జరిపినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.

## గాజువాకలో మూడో నేత్రం మూత!

అని నిర్ధారించేందుకు అక్కడ ఉన్న కెమెరాల దృశ్యాలను పరిశీలిద్దామనుకున్న పోలీసులకు నిరాశే ఎదురైంది. సిగ్నల్ పాయింట్ వద్ద కెమెరాలు పనిచేయకపోవడంతో కీలకమైన రికార్డింగ్‌లు లభ్యం కాలేదు. నిర్వహణ కరువు.....కేవలం బీహెచ్‌పీవీ కూడలిలోనే కాకుండా గాజువాకలోని ప్రధాన జంక్షన్లలోని కెమెరాల పరిస్థితి ఇలాగే ఉంది. గతంలో ఏర్పాటు చేసిన సమయంలో హడావుడి చేసిన అధికారులు, ఆ తర్వాత వాటి నిర్వహణను గాలికి వదిలేశారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షాల వల్ల లేదా వైర్ల కనెక్షన్ తెగిపోవడం వంటి చిన్నపాటి లోపాలను కూడా సరిదిద్దకపోవడంతో అవి కేవలం షో పీసులుగా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మూలకు చేరిన సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించి పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు.

## కొత్త అమావాస్య జాతర నిర్వాహణకు చురుగ్గా సన్నాహాలు






(గొల్ల బాబు), ఆలయ కార్య నిర్వహణ అధికారి యాళ్ళ శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ. ఈనెల 17, నుండి వచ్చేనెల 17 వరకు నెలరోజుల పాటు అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని, కొత్త అమావాస్య కు ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. క్యూలైన్లు చలవ పందిళ్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలు దృష్టి లో ఉంచుకొని క్యూ లైన్ లో ఉండే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, చిన్నపిల్లలకు పాలు సరఫరా చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ ఏడాది భారీ విద్యుత్ అలంకరణ, స్టేజ్ ప్రోగ్రామ్, నేల వేషాలు కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నెల రోజులు పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారని, వీటితోపాటు మెడికల్, ఫైర్ ,జీవీఎంసీ, విద్యుత్, శాఖ అధికారులు సమన్వయంతో అమ్మవారి జాతరను విజయవంతం చేయడానికి అన్ని విధాలుగా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు.

## సిగ్నల్ వద్ద మృత్యుఘోష





వచ్చే నెల పెళ్లి.. అంతలోనే విషాదం.. అనకాపల్లి జిల్లా బుచ్చయ్య పేట గ్రామం మంగలాపురానికి చెందిన బొబ్బిలి సతీష్ (30) కూడా ఈ ప్రమాదంలో బలయ్యాడు. వచ్చే నెల 11వ తేదీన సతీష్‌కు వివాహం జరగాల్సి ఉంది. పెళ్లి బాజాలు మోగాల్సిన ఆ ఇంట్లో ప్రస్తుతం చావు కేకలు మిగిలాయి. సిగ్నల్ వద్ద ద్విచక్ర వాహనం (ఏపీ 31ఇ పి 3602)పై వేచి ఉన్న సతీష్‌పై నుంచి టిప్పర్ (ఏపీ 16టి బి 3489)వెళ్లడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. మరో ద్విచక్ర వాహనం (ఏపీ 39జె ఎ 6178)పై ఉన్న రవికుమార్‌కు తీవ్ర గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మత్తులో డ్రైవర్..?నర్సీపట్నం నుంచి గాజువాక మీదుగా పోర్ట్ వైపు వెళ్తున్న ఈ టిప్పర్ (టిశి 16గి తీ 3489), బి హెచ్ పి వద్ద సిగ్నల్ పడినా ఆగకుండా వాహనాలపైకి దూసుకెళ్లింది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం కు వస్తున్న ఓ కారును సుమారు 50 మీటర్ల మేర కూడా ఈడ్చుకెళ్లింది. అయితే కారులోని ఐదుగురు ప్రయాణికులు అదృష్టవశాత్తూ క్షేమంగా బయటపడ్డారు. ప్రమాద సమయంలో బీహార్ ప్రాంతానికి చెందిన డ్రైవర్ గుడ్డు కుమార్ మద్యం మత్తులో ఉన్నాడని స్థానికులు ఆరోపిస్తుండగా, బ్రేకులు విఫలం కావడం వల్లే ఈ ఘోరం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఇదిలా ఉండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ హోమ్ గార్డ్ లక్ష్మణరావు ప్రమాదం నుంచి తృటిలో తప్పించుకొని బయట పడ్డారు. విషయం తెలుసుకున్న గాజువాక ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతులను పోస్ట్ మార్టం నిమిత్తం విశాఖ కె జీ హెచ్ కు తరలించారు. మృతుడు రామకృష్ణభార్యరాజ్యలక్ష్మీ ఫిర్యాదుమేరకు గాజువాక ట్రాఫిక్ సి ఐ షేక్ హుస్సేన్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మందుగుండు సామాగ్రి పేలి భారీ పేలుడు

అక్కడున్న స్థానిక యువకులు ధైర్యంగా ముందుకు వచ్చి మంటలను అదుపులోకి తీసుకురావడానికి ప్రయత్నించారు. వారి సహకారంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ సీఐ సన్యాసి నాయుడు, ఎస్సై రామారావు తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. పోలీసులు పరిసర ప్రాంతాన్ని పూర్తిగా తనిఖీ చేస్తూ పేలుడు ఎలా జరిగింది, ఏ రకమైన మందుగుండు సామాగ్రి అక్కడ తయారు చేస్తున్నారు అనే అంశాలపై దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల ప్రాథమిక విచారణలో, ఆ భవనంలో అనధికారికంగా మందుగుండు సామాగ్రి తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. భవన యజమాని వివరాలు సేకరిస్తూ, అక్కడ నిల్వ ఉంచిన పదార్థాలు ఏమిటి అనే విషయంపై అధికారులు ఆరా తీస్తున్నారు. భవనంలో ఇంకా ప్రమాదకర పదార్థాలు ఉన్నాయా అనే దానిపై కూడా జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో ఆదర్శనగర్, ఎర్రచెరువు రజక కాలనీ ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు భయాందోళనలో ఉండగా పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి భద్రతా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఈ పేలుడుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు పర్యటన

**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**



వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు వాసవియన్ సిద్ధ వెంకట సూర్య ప్రకాష్ రావు ఇంటర్నేషనల్ సెక్రెటరీ (సర్వీసెస్) జూలూరి రమేష్ బాబు తమ విశాఖపట్నం టూర్ లో భాగంగా ఆదివారం విశాఖపట్నం పాత నగరంలో గల వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో దేవాలయ సంఘ అధ్యక్షులు ఆరిశెట్టి దినకర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథి మాట్లాడుతూ 150 సంవత్సరాల చరిత్ర గల పురాతన ఆలయానికి విచ్చేసిన ఆనందం వ్యక్తపరుస్తూ ఆలయ పునర్నిర్మాణానికి ఆర్యవైశ్యులందరూ కలసి తమ సహాయ సహకారాలందించాలన్నారు. దేవాలయ పునర్నిర్మాణానికి తన తరపున నిర్మాణానికి కావలసిన గ్రానైట్ ను ఉచితంగా సరఫరా చేయుచున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ సంఘ కార్యదర్శి పెనుగొండ కామరాజు మాట్లాడుతూ దేవాలయ చరిత్ర, పునర్నిర్మాణం గావించవలసిన అవసరాన్ని వివరించారు. కార్యక్రమంలో దేవాలయ సంఘ కోశాధికారి దోమా వెంకట బాలాజి కుమార్, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ పూర్వపు అధ్యక్షులు ఏ.వి.ఎస్.ఎన్. గుప్త, పూర్వపు గవర్నర్స్ వేద మధుసూదన్, నల్లూరి నూకరాజు, కొల్లూరు సోమేశ్వరరావు, దింతకుర్తి నాగేశ్వరరావు, మొగల్లూరి రవికుమార్, మరియు దేవాలయ సంఘ పూర్వపు అధ్యక్షులు పెనుగొండ వెంకట చంద్రశేఖర రావు, అధిక సంఖ్య లో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## బిర్యానీ, పులావ్ షాపుల మీద ఆహార భద్రతాధికారుల తనిఖీలు

**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**



జీవీఎంసీ కార్యాలయం అవుట్ గేట్ కు ఎదురుగా ఉన్న 4 ఎఎం బిర్యానీ, కాకినాడవారి కోడి పులావ్, ఫుడీ మామ బిర్యానీ, స్పైసి బిర్యానీ పాయింట్స్ లో ఆహార భద్రతాధికారులు ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి శ్యాంపిల్స్ ను సేకరించారు. ఆయా దుకాణాల్లో అపరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారీ చేస్తున్నట్లు గుర్తించామని విశాఖ నగర అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ కల్యాణ చక్రవర్తి తెలిపారు. అక్కడ పరిశుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలు తయారు చేయాలని ఆయా దుకాణాల యజమానులకు నోటీస్ లను జారీచేశామన్నారు. ఫుడ్ హ్యాండలర్స్ మాస్క్, కాప్, ఏప్రాన్ తదితరమైనవి ధరించాలని,



వారికి ఫిజికల్ ఫిట్ నెస్ సర్టిఫికెట్ కరెక్ట్ గా ఉండాలని, ఫ్లోర్స్ అండ్ వాల్స్ సీలింగ్, గార్బేజ్ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించినట్లు తెలిపారు. చికెన్ బిర్యానీ, చికెన్ ఫ్రై, చికెన్ కర్రీ, మటన్ బిర్యానీ, వేపుళ్ళు, వాటికి వాడే నూనె తదితర 14 రకాల శ్యాంపిల్స్ సేకరించి వాటి అనాలిసిస్ నిమిత్తం ఫుడ్ ల్యాబ్ కి పంపామన్నారు. వాటి రిపోర్ట్ ల ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఎఐ యాక్ట్ ప్రకారం సంబంధిత వ్యాపారులపై తగిన చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ తనిఖీల్లో ఆహార భద్రతాధికారులు జి.వి.అప్పారావు, సతీష్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ డైరీ సమీపంలో విషాద రోడ్డు ప్రమాదం యువతి మృతి

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖ డైరీ సమీపంలో ఆదివారం విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. జరిగిన ప్రమాదంలో ఒక యువతి అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువతి తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. పోలీసుల వివరాల ప్రకారం, మృతురాలిని ఆదారి మహాలక్ష్మిగా, గాయపడిన యువతిని చిప్పాడ అనూషగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు వాహనం అతివేగంతో వచ్చి రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్థంభాన్ని బలంగా ఢీకొట్టినట్లు తెలిసింది. ఢీకొట్టిన తీవ్రతకు ఇద్దరు యువతులు రోడ్డుపై దూరంగా ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన అనూషను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. నగరంలో వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండగా, ఇరుకు రహదారులు, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి భద్రతపై మరింత దృష్టి పెట్టాలని కోరుతున్నారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కరాటే విద్యార్థులకు ధృవీకరణ పత్రాలు అందజేత

**- ముఖ్యఅతిథిగా బుడుమూరి గోవింద్**

**ఆరిలోవ,మార్చి 15, ప్రభాతవార్త**




జీవీఎంసీ 9వ వార్డు సంజయ్ గాంధీ కాలనీలో ఆదివారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డ్ ఇంచార్జ్ బురుమూరి గోవింద్ హాజరై కరాటే విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ ధృవీకరణ పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గోవింద్ మాట్లాడుతూ... కరాటే శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ, మానసిక క్రమశిక్షణను పెంపొందించే ఒక అద్భుతమైన మార్షల్ ఆర్ట్స్ అని, కరాటేతో పాటు చదువులో పిల్లలకు ఆత్మవిశ్వాసం దృష్టి క్రమశిక్షణ శారీరక దృఢత్వం, సమన్వయం స్వయ నియంత్రణను మెరుగుపరచడం ద్వారా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచులు నూక రాజు, శివ గణేష్, శ్రీను, వాసు తో పాటు వార్డు నాయకులు ఒమ్మి రాజు, సీర అనంత్ కుమార్, నల్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర

**విశాఖపట్నం, మార్చి 15 ప్రభాతవార్త**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ పి.ఎస్. నాయుడు విగ్నాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా లో నిర్వహించిన ఆర్‌టీఐ చట్టానికి 20 సంవత్సరాలు – మంచి పాలన మరియు ఉత్తమ పద్ధతులు అనే అంశంపై జరిగిన వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. గత ఇరవై సంవత్సరాలలో ఆర్‌టీఐ చట్టం ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థపై అవగాహన పెంచి, మంచి పాలనను ప్రోత్సహించడంలో ముఖ్యమైన సాధనంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. న్యాయ విద్యార్థులు, యువత సామాజిక కార్యకర్తలు ఆర్‌టీఐ చట్టాన్ని సమర్థంగా వినియోగించి సమాజంలో పారదర్శకతను పెంపొందించేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్నాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ లా ప్రిన్సిపాల్, అధ్యాపకులు, న్యాయ విద్యార్థులు , న్యాయవాదులు పాల్గొన్నారు. వర్క్‌షాప్‌లో ఆర్‌టీఐ చట్టం అమలు, మంచి పాలనలో దాని ప్రాధాన్యం ఉత్తమ పద్ధతులపై చర్చలు జరిపారు.

## రూ.4.45 కోట్ల అభివృద్ధి పనులకు నగర మేయర్ శ్రీకారం

**విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త:**



జీవీఎంసీ పరిధిలోని పెందుర్తి జోన్, 96వ వార్డులో సుమారు రూ.4.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపనలు చేసి ,పలు పనులకు ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య నగర్, ప్రశాంతి నగర్, బాలాజీ నగర్, గాంధీ నగర్, దొగ్గవానిపాలెం, ద్రోణం రాజ్ నగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మాణ పనులతో పాటు పెందుర్తి గోకాడ చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు, శారదా నగర్, దొగ్గవానిపాలెంలో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, సాయి నిరంజన్ కాలనీలో బాక్స్ కల్వర్ట్ నిర్మాణ పనులకు , సాయి దివ్యనగర్‌లో సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ ఏర్పాటు పనులు ప్రారంభోత్సవం చేయగా నారాయణ స్కూల్ వద్ద సీసీ రోడ్లు, పార్వతి నగర్‌లో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేగి దివాకర్, పెందుర్తి బిజెపి ఇంచార్జ్ గొర్లి రాము నాయుడు, వార్డ్ టిడిపి అధ్యక్షుడు పెంటకోట రాజేంద్ర ప్రసాద్, ఆదిత్యనగర్ కమిటీ, పార్వతి నగర్ ప్రెసిడెంట్ నాయుడు, కమిటీ, ఎల్ ఐ సీ కాలని కమిటీ ,కూటమి నాయకులు,జీవీఎంసీ అధికారులు, మరియు అధిక సంఖ్యలో మహిళలు,ప్రజలు పాల్గొన్నారు.

## జన హృదయ విజేత....సేవలో సాటిలేని కేజీఆర్

**69వ వార్డులో ఘనంగా కాకి గోవిందరెడ్డి**

**అభినందన సభతుంగ్లాం వీధుల్లో జనసంద్రం.. నీరాజనం పట్టిన వార్డు వాసులు**

**గాజువాక, మార్చి 15,ప్రభాతవార్త**





ప్రజాసేవలో ఐదేళ్ల అర్థవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న జీవీఎంసీ 69వ వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వార్డు రూపురేఖలను మార్చిన ఆయన పనితీరుకు ముగ్ధులైన వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు ఆదివారం తుంగ్లాం గ్రామంలో అభినందన సభను అట్టహాసంగా నిర్వహించారు. హోరెత్తిన ర్యాలీ.. మిన్నంటిన నినాదాలు:ముందుగా కేజీఆర్ సేన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీ తుంగ్లాం, కాపు తుంగ్లాం, హరిజన జగ్గయ్యపాలెం, వెంకటేశ్వర కాలనీ, అక్కిరెడ్డిపాలెం మీదుగా సాగింది. పూలవర్షం, బాణాసంచా హోరు మధ్య సాగిన ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని గోవిందరెడ్డికి తమ మద్దతు తెలిపారు. అభివృద్ధిలో ఆదర్శం.. సంక్షేమంలో అగ్రగామి:అనంతరం జరిగిన సభలో వక్తలు మాట్లాడుతూ.. కేజీఆర్ హయాంలో వార్డులో కనీవినీ ఎరుగని అభివృద్ధి జరిగిందని కొనియాడారు. ప్రతి సామాజిక వర్గానికి ఆత్మగౌరవ ప్రతీకగా భవనాల నిర్మాణం. నాడు అస్తవ్యస్తంగా ఉన్న రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను నేడు ఆధునికీకరించి మోడల్ వార్డుగా తీర్చిదిద్దడం. అంతిమ యాత్రలో ఇబ్బందులు లేకుండా స్మశాన వాటికలను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమయ్యాయి. సేవలో తరిస్తా.. మీ ఆదరణే నా బలం:ఈ సందర్భంగా కాకి గోవిందరెడ్డి భావోద్వేగంతో మాట్లాడుతూ.. "నా ఊపిరి ఉన్నంత వరకు 69వ వార్డు ప్రజల కళ్లలో ఆనందం చూడటమే నా లక్ష్యం. పదవి ఉన్నా లేకపోయినా నా జీవితం మీ సేవకే అంకితం" అని ప్రకటించారు. ఐదేళ్లలో 100కోట్ల కు పైగా నిధులతో అభివృద్ధి, ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాననే సంతృప్తి ఉందన్న ఆయన.. ప్రజలు మళ్లీ తనకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని గోవిందరెడ్డిని గజమాలతో సత్కరించారు.

ong-9_ong-9.qxd 3/16/2026 1:25 AM Page 1



## మహిళలకు అక్షర ఆంధ్ర పరీక్షలు

**ఆనందపురం, మార్చి 15, ప్రభాతవార్త:**



ఆనందపురం మండలంలో అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మహిళలకు నిర్వహిస్తున్న ప్రాధమిక పరిజ్ఞానం పరీక్షలను అధికారులు ఆదివారం పరిశీలించారు. మండలంలోని గంభీరం, తర్లువాడ, సొంట్యాం గ్రామాలలో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను మండల స్వర్ణ గ్రామం అధికారి జివివి శ్రీరామ మూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్క మహిళలకు చదవడం, వ్రాయడం తెలియాలనే ఉద్దేశం తో గత 3 నెలల నుండి వెలుగు సిబ్బంది ద్వారా మహిళలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామన్నారు. వారు ఎంతవరకు పరిజ్ఞానం పొందారన్న విషయం తెలుసుకొనుటకు మండలంలోని ప్రతి గ్రామంలో లో పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరీక్ష కేంద్రాలు వెలుగు సిబ్బంది, వెలుగు సీసిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని వివరించారు. వెల్ఫేర్ అసిస్టెంట్స్, వెలుగు సిబ్బంది మూల్యాంకనం చేసిన ఆన్సర్ పేపర్లను ఆన్ లైన్లో అక్షర ఆంధ్ర పోర్టల్ లో పొందుపరస్తారని చెప్పారు. .

## నేటి నుంచి గ్రామాల్లో రైతన్నా మీకోసం సర్వే

**ఆనందపురం, మార్చి 15, ప్రభాతవార్త:**

ఆనందపురం మండలంలో "రైతన్నా మీకోసం సర్వే సోమవారం నుంచి ప్రారంభమవుతుందని ఆనందపురం మండల వ్యవసాయాధికారి సంధ్య రత్న ప్రభ తెలిపారు. ఈ సర్వే వారం రోజులు పాటు కొనసాగుతుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు ఇంటికి గ్రామ స్థాయి బృందం వెళ్లి రైతుకు వ్యవసాయంలో ఉన్న 5 సూత్రాల గురించి వివరిస్తారని చెప్పారు. నీటి సమస్య, ఎరువులు/విత్తనాల లభ్యత, వ్యాధులు/కీటకాల సమస్య, మార్కెట్ ధరల ఇబ్బందులు, సహాయం లేదా శిక్షణ అవసరాలు తెలుసుకోవడంతో పాటు ప్రకృతి వ్యసాయంలో భాగంగా ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిని కనుక్కొని యాప్‌లో పొందుపరుస్తారన్నారు. సర్వే బృందానికి రైతులు సహకరించి వివరాలను అందించాలని వ్యవసాయ అధికారి సంధ్య రత్న ప్రభ ఈ సందర్భంగా కోరారు.

## 86వ వార్డులో బీసీల సమర శంఖారావం

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి 86వ వార్డు కార్పొరేటర్ స్థానాన్ని బీసీలకే కేటాయించాలని పలు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం రాజీవ్‌నగర్‌లో 20 ఉప సంఘాల నాయకులతో నిర్వహించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆత్మీయ సమావేశంలో చదరం తులసిరామ్ పాల్గొని మాట్లాడారు. వార్డులో ఐదు వేలకు పైగా ఓట్లు ఉన్న బీసీలకు ప్రాధాన్యం ఇవ్వకుండా, 15 ఏళ్లుగా ఒకే వర్గానికి సీటు కేటాయించడం సరికాదన్నారు. బడుగు, బలహీన వర్గాలన్నీ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ నిర్వాహకుడు ఏడుకొండలు మాట్లాడుతూ.. సమాజంలో బీసీల ప్రాధాన్యతను వివరిస్తూ, అందరం ఏకతాటిపైకి వచ్చి రాజకీయ బలాన్ని చాటాలని కోరారు. ముఖ్య అతిథి నీల రాంబాబు మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఐక్యతను చాటాలని, త్వరలోనే వార్డు కమిటీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో చిట్టిరాజు, నాయుడు, ఐటీ శ్రీను, సత్యవతి (సీపీఎం), రమేష్, ముత్యాలరావు, రంగలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వంట గ్యాస్ ధరలు తగ్గించాలి: సిపిఐ

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**



పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విశాఖ పశ్చిమ నియోజకవర్గం కాకరలోవ జంక్షన్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పశ్చిమ నియోజకవర్గ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు మాట్లాడుతూ.. గ్యాస్ ధరల పెంపుతో పేద, మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ బుక్ చేసిన నెల రోజులైనా సిలిండర్లు సరఫరా కావడం లేదని, అసిస్టెంట్ సప్లై ఆఫీసర్ స్పందించి తక్షణమే ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. పశ్చిమాసియా యుద్ధ పరిణామాల సాకుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులపై భారం వేయడం సరికాదని విమర్శించారు. ఈ నిరసనలో సిపిఐ నాయకులు మధుసూదన్ రావు, డి.గోపాల్ రావు, నర్సింగ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

**- ప్రతి కదలికపై నిఘా.. చట్టవ్యతిరేక చర్యలకు కఠిన చర్యలు పెందుర్తి సిఐ సతీష్ కుమార్ హెచ్చరిక**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు ఆదివారం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ కె.వి. సతీష్ కుమార్ సూచనల మేరకు సబ్ ఇన్స్పెక్టర్లు స్వామి నాయుడు, లక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు రౌడీషీటర్లతో మాట్లాడుతూ, వారి ప్రతి కదలికపై పోలీస్ నిఘా కొనసాగుతోందని స్పష్టం చేశారు. అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని హెచ్చరించారు. వ్యక్తిగత ప్రవర్తన కుటుంబ సభ్యులపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ తమ ప్రవర్తనలో మార్పు తీసుకురావాలని సూచించారు. తప్పుదారులు విడిచిపెట్టి సమాజానికి ఉపయోగపడే విధంగా నడుచుకోవాలని, చట్టానికి లోబడి జీవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని సలహా ఇచ్చారు. మంచి భవిష్యత్తు కోసం మార్పు అవసరమని ప్రోత్సాహకరంగా వివరించారు. సమాజంలో గౌరవంగా జీవించాలంటే చట్టాన్ని గౌరవించడం, శాంతియుత జీవన విధానం అనుసరించడం అవసరమని పోలీసులు తెలిపారు

## మారండి... లేదంటే చర్యలు తప్పవు .. రౌడీషీటర్లకు ద్వారక ఏసీపీ స్ట్రాంగ్ వార్నింగ్

**ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త**



రౌడీషీటర్లు తమ తీరు మార్చుకోక పోయినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని ద్వారకా ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి హెచ్చరించారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఆదివారం ఆరిలోవ పోలీస్ స్టేషన్ లో ద్వారక ఏసీపీ నరసింహమూర్తి పర్యవేక్షణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెచ్ మల్లేశ్వరరావు రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి రౌడీషీటర్ల కదలికపై పోలీస్ సర్వైలెన్స్ ఉందని, నేరాలు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని, నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఆదివారం పోలీస్ స్టేషన్లలో హాజరై సంతకాలు చేయాలని సూచించారు. మారండి.. లేదంటే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు

# న్యాయ విద్యకు మచ్చగా మాస్ కాపీయింగ్..!

- *ఆంధ్రా యూనివర్సిటీ న్యాయ పరీక్షల నిర్వహణపై ప్రశ్నలు..?*
- *ఆరు కేంద్రాల్లో 1,785 మంది విద్యార్థులు పరీక్షలు*
- *మాస్ కాపీయింగ్‌లో స్క్వాడ్స్‌కు చిక్కిన 60 మంది విద్యార్థులు*
- *కొంతమంది ఇన్విజిలేటర్లపై సహకారం ఆరోపణలు..!*
- *కష్టపడి చదివే విద్యార్థుల్లో ఆవేదన*
- *అధికారులు దృష్టి సారించాలన్న తల్లిదండ్రుల డిమాండ్*
- *ప్రొఫెషనల్ కోర్సులకు కట్టుదిట్టమైన పరీక్షల నిర్వహణ అవసరం*

**(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)**




ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ లా కాలేజీల విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన న్యాయ పరీక్షలు నేటితో ముగియనున్నాయి. మొత్తం ఆరు పరీక్షా కేంద్రాల్లో( ఫిజిక్స్ డిపార్ట్మెంట్, కామర్స్, ఎకనామిక్స్, ఐఏఎస్ఈ, లా డిపార్ట్మెంట్, జర్నలిజం డిపార్ట్మెంట్)లలో పరీక్షలు నిర్వహించబడుతున్నాయి. మొత్తం 1,785 మంది న్యాయ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణ తీరుపై కొంతమంది విద్యార్థులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రొఫెషనల్ కోర్స్ గా చెప్పుకునే న్యాయ పరీక్షలు అత్యంత కట్టుదిట్టంగా నిర్వహించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, కొన్ని కేంద్రాల్లో పరిస్థితులు నిర్లక్ష్యంగా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాలుగు రోజుల్లో 60 మంది మాస్ కాపీయింగ్‌లో పట్టుబాటు పరీక్షల మొదటి నాలుగు రోజుల్లో స్క్వాడ్స్ నిర్వహించిన తనిఖీల్లో 60 మంది విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేస్తూ పట్టుబడ్డారని సమాచారం. కొంతమంది విద్యార్థులు పరీక్షా కేంద్రాల లోపలికి సెల్‌ఫోన్లు తీసుకెళ్లి పరీక్షలు రాస్తున్నట్టు, మరికొందరు స్లిప్పులు, అరచేతులపై, శరీరంపై సబ్జెక్ట్ అంశాలు రాసుకుని పరీక్షలకు హాజరవుతున్నట్టు తోటి విద్యార్థులే చెబుతున్నారు. ఇన్విజిలేటర్లపై ఆరోపణలు మరింత ఆందోళనకరం కొన్ని కేంద్రాల్లో కొంతమంది ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లు మాస్ కాపీయింగ్‌ను అడ్డుకోవాల్సింది పోయి పరోక్షంగా సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. కష్టపడి చదివి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. న్యాయ విద్యార్థులే చదవకపోతే భవిష్యత్ న్యాయ వ్యవస్థపై ప్రభావం? న్యాయ విద్య అనేది సాధారణ డిగ్రీ కాదు..ఇది సమాజానికి న్యాయం అందించే వృత్తికి పునాది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రమాణాల ప్రకారం న్యాయవాది చట్టం, విధానం, న్యాయసూత్రాలపై పట్టు కలిగి ఉండాలి. చదవకుండా మాస్ కాపీయింగ్ ద్వారా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు రేపు న్యాయవాదులుగా మారితే, సరైన న్యాయసహాయం అందించలేక సమాజానికి నష్టం కలిగే ప్రమాదం ఉందని విద్యావేత్తలు చెబుతున్నారు. చదవకుండా వచ్చిన న్యాయవాది.. సమాజానికి ఉపయోగమా? చదవకుండా అక్రమ మార్గాన మాస్ కాపింగ్ ద్వారా వచ్చిన న్యాయవాది పట్టా సమాజానికి ఉపయోగమా ..? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి..చట్టాలపై అవగాహన లేకుండా కోర్టులో ప్రవేశించే న్యాయవాదుల వలన నిరపరాధులకు నష్టం కలగవచ్చు,బాధితులు న్యాయం కోల్పోవచ్చు,కేసులు అనవసరంగా లంబించవచ్చు,న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతినవచ్చనీ విద్యావేత్తలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. అధికారులు దృష్టి సారించాలన్న డిమాండ్ ఈ పరిస్థితిపై విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ అండ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ టి. చిట్టిబాబు, డీన్ (పీజీ అండ్ ప్రొఫెషనల్) ప్రొఫెసర్ బి. మునిస్వామి తక్షణం స్పందించి పరీక్షల నిర్వహణలో లోపాలు సరిదిద్దాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. అలాగే మాస్ కాపీయింగ్‌కు అవకాశం కల్పిస్తూ లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలలో ఉన్న కొంతమంది ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లపై విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఏయూ వైస్ చాన్స్‌లర్ ప్రత్యేక దృష్టి అవసరం ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టి, భవిష్యత్తులో న్యాయ పరీక్షలను మరింత కట్టుదిట్టంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. న్యాయ విద్య అంటే కేవలం పాస్ కావడం కాదు న్యాయవిద్య పరీక్షలు కేవలం మార్కుల కోసం కాదు.. భవిష్యత్ న్యాయవాదుల నాణ్యత కోసం. పరీక్షా హాల్లో అక్రమాలకు అవకాశం ఉంటే, కోర్టులో న్యాయం బలహీనపడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. న్యాయ విద్యార్థులు ఈ రోజు కాపీ కొడితే, రేపు చట్టాన్ని రక్షించే స్థితిలో ఉండరనీ న్యాయ శాస్త్ర విద్యావేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి న్యాయ విద్యలో క్రమశిక్షణ, పారదర్శకత, నిజాయితీ తప్పనిసరి అంటున్నారు.

## నర్సింగ్ విద్యార్థినులకు పోష్, సైబర్ భద్రతపై అవగాహన

**- వుమెన్స్ మంత్ సందర్భంగా వీసీఎస్‌సీ ప్రత్యేక కార్యక్రమం**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



విశాఖపట్నం సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రామ్‌నగర్‌లోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో పోష్ చట్టం (పివోఎస్హెచ్) , సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నగర పోలీస్ కమిషనర్, వీసీఎస్‌సీ చైర్మన్ డాక్టర్ శంకబ్రత బాగ్చీ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వీసీఎస్‌సీ ప్రతినిధి సీమా సిక్రి విద్యార్థినులతో మాట్లాడుతూ, ఉద్యోగ స్థలాల్లో మహిళల రక్షణకు సంబంధించిన పోష్ చట్టం, మహిళలను లక్ష్యంగా చేసుకునే వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచారం రక్షణ వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు తమ భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల ప్రిన్సిపల్ గ్లోరీ విక్టోరియాకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అనకాపల్లి జిల్లా వైసీపీ ఎస్సీ విభాగం పరిశీలకులుగా అల్లంపల్లి రాజుబాబు

**ఆరిలోవ, మార్చి 15, ప్రభాతవార్త**



జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం పరిశీలకులుగా సీనియర్ వైసీపీ నాయకులు అల్లంపల్లి రాజుబాబుని నియమించినట్లు తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా అల్లంపల్లి రాజుబాబు మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ విభాగం అధ్యక్షులు టి. జె. ఆర్. సుధాకర్ బాబు, శాసన మండలి సభ్యులు, పార్టీ ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, గోదావరి జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్, విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె. కె. రాజు, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్ ల సహాయ సహకారంతో అనకాపల్లి జిల్లా ఎస్సీ విభాగం పరిశీలకులుగా బాధ్యతను నెరవేరుస్తానని, వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో ఎస్సీలు అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి మరల ముఖ్యమంత్రి అయితేనే మనమందరం అభివృద్ధి చెందుతామని తెలిపారు. వై.యస్. జగన్మోహనరెడ్డి పాలనలో ఎస్సీలకు సముచిత స్థానం కల్పించారని దానికి నిదర్శనమే నాకు విశాఖ మార్కెటింగ్ కమిటి ఛైర్మన్ నియమించినట్టు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో వైసీపీకి ఎస్సీలంతా ముక్తకంఠంతో తమ మద్దతు తెలపాలని కోరారు.

## పెళ్లి సంబంధం నచ్చక ఇంటి నుంచి వెళ్లిన యువతి

**- సెంట్రల్ పార్క్ వద్ద గుర్తించి తల్లిదండ్రుల చెంతకు చేర్చిన టూ టౌన్ పోలీసులు టూ టౌన్ పోలీసులకు ప్రశంసలు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి నుండి అదృశ్యమైన యువతిని పోలీసులు గుర్తించి, కౌన్సిలింగ్ అనంతరం తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. చిక్కడపల్లి , అంబేద్కర్ కాలనీకి చెందిన బుజ్జమ్మ అఖిల (21)కు తండ్రి రామకృష్ణ వివాహ సంబంధం చూడగా, ఆ సంబంధం ఇష్టం లేక ఆమె ఈ నెల 11న ఇంటిని వీడి విశాఖపట్నం చేరుకుంది. శనివారం సాయంత్రం సెంట్రల్ పార్క్ వద్ద ఒంటరిగా కూర్చొని ఉన్న అఖిలను టూటౌన్ కానిస్టేబుళ్లు వై. శివకుమార్, జి. దేవి గమనించి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంట్లో చూసిన పెళ్లి సంబంధం ఇష్టం లేక బయటకు వచ్చానని ఆమె తెలిపింది. విషయాన్ని సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు దృష్టికి తీసుకెళ్లగా, నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు యువతి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారిని రప్పించారు. ఆదివారం ఉదయం సీఐ ఎర్రం నాయుడు యువతిని తల్లిదండ్రులకు అప్పగించి, ఇద్దరికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లల పెళ్లిళ్ల విషయంలో తల్లిదండ్రులు వారి అభిప్రాయాలకు, ఇష్టాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛను గౌరవించాలని పోలీసులు సూచించారు. ఈ వ్యవహారాన్ని సమర్థంగా పరిష్కరించిన సీఐ ఎర్రం నాయుడు, కానిస్టేబుళ్లు శివకుమార్, దేవిలను పోలీస్ అధికారులు అభినందించారు

## హెల్మెట్ లేని వాహనదారులకు మొక్కల పంపిణీ

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**

రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణపై వాహనదారులకు అవగాహన కల్పించేందుకు గాజువాకలో ఆదివారం వినూత్న కార్యక్రమం నిర్వహించారు. ఖిఐ స్టాండ్ ఫర్ నేషన్ జయభారత అసోసియేషన్ఖి ఆధ్వర్యంలో గాజువాక పోలీసు స్టేషన్ జంక్షన్ వద్ద హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి, వారికి 13 ఏళ్ల చిన్నారి సాహితి మొక్కలను పంపిణీ చేసింది. హెల్మెట్ ప్రాణాన్ని రక్షిస్తుందని, మొక్క వాహన కాలుష్యాన్ని నియంత్రిస్తుందని ఆ చిన్నారి వివరించిన తీరు పలువురిని ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాజువాక ట్రాఫిక్ ఎస్సై శాంతారామ్ మాట్లాడుతూ.. ప్రజల్లో బాధ్యతను పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఏపీ లాయర్స్ అసోసియేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు కాండ్రేగుల లీల హరిప్రసాద్, అసోసియేషన్ సెక్రటరీ ఆదిల్, ట్రాఫిక్ సోల్జర్లు, స్వచ్ఛంద కార్యకర్తలు పాల్గొన్నారు.



## దుర్గమ్మను దర్శించుకున్న కేఎన్ఆర్ కుటుంబ సభ్యులు

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ అమ్మవారిని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, గాజువాక నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) కుటుంబ సభ్యులు ఆదివారం దర్శించుకున్నారు. కేఎన్ఆర్ భార్య జ్యోతి, కుమారుడు చిరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ.. కృష్ణా నదీ తీరాన స్వయంభువుగా వెలసిన శక్తి స్వరూపిణిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిషాసుర మర్దినిగా కొలువైన అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారమని ఆయన పేర్కొన్నారు.

## తుంగ్లంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**గాజువాక,మార్చి 15,ప్రభాతవార్త**



69వ వార్డు పరిధిలోని తుంగ్లం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షల నిధులతో మొటూరు భీమరాజు ఇంటి వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు, కాలువల పనులతో పాటు, గ్రామంలోని వాటర్ బాడీ (చెరువు/కుంట) మరమ్మత్తుల కోసం కేటాయించిన మరో రూ. 20 లక్షల పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. వీటితో పాటు నూతనంగా నిర్మించిన శాశ్వత సచివాలయ భవనాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వివిధ యువజన సేవా సంఘాల సభ్యులు, వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీహెచ్‌పీవీ జంక్షన్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**- ఇద్దరు మృతి .. ప్రమాదంకి గల కారణాలపై దర్యాప్తు**

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



బీహెచ్‌పీవీ జంక్షన్ సమీపంలోని జాతీయ రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన లారీ ఆగి ఉన్న వాహనాలపై అదుపుతప్పి దూసుకెళ్లడంతో రెండు బైక్‌లు, రెండు కార్లు ధ్వంసమయ్యాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుల్లో ఒకరు రామకృష్ణగా గుర్తించారు. ఆయన వరుణ్ మోటార్స్ గాజువాక శాఖలో ఉద్యోగిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. రామకృష్ణ తన కూతురు స్వప్నతో కలిసి సింహాచలం ఆలయానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో స్వప్న అదృష్టవశాత్తూ ప్రాణాపాయం నుంచి బయటపడింది. మరో మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ మార్చురీకి తరలించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. పోలీసులు ప్రమాదానికి కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు..

## చెట్టుకు ఉరివేసుకుని గుర్తుతెలియని వ్యక్తి మృతి

**(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)**



పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతలగ్రహారం సమీపంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాముల వద్ద ఉన్న ఖాళీ ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన స్థితిలో కనిపించాడు. పోలీసుల వివరాల ప్రకారం, మృతుడు సుమారు 45 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు పోలీసులు సమాచారం అందించారు.. మృతుడులేత క్రీమ్ లేదా ఆఫ్‌వైట్ రంగులో చెక్స్ డిజైన్ ఉన్న ఫుల్ హ్యాండ్స్ చొక్కా, ముదురు బూడిద రంగు ఫార్మల్ ప్యాంట్, గోధుమ రంగు తోలు చెప్పులు ధరించి ఉన్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు ..కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.. మృతుని వివరాలు ఎవరికైనా తెలిసిన పక్షంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ 94407 96039 లేదా పోలీస్ స్టేషన్ నంబర్ 96767 97314కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## పద్మనాభంలో పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పద్మనాభం, మార్చి 15, ప్రభాతవార్త:**



మండలంలో ఈ నెల 16 నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు ఎం ఈ ఒ పి వి రమణ చెప్పారు. రెడ్డిపల్లి, పద్మనాభం, ఆర్ వి పురం ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో 545 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆయన అన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని ఆదివారం ఇన్విజలేటర్లకు సూచించారని చెప్పారు. ప్రతి కేంద్రంలోను మంచినీటి సౌకర్యం, వైద్య శిబిరాలు,కరెంటు సౌకర్యం, బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షను, పోలీసు బందోబస్తు నియమించినట్లు ఆయన అన్నారు.

ong-10_ong-10.qxd 3/16/2026 1:26 AM Page 1






# జిల్లాలో ప్రశాంతంగా జరిగిన లిటరసీ న్యూమరసీ ఎసెస్మెట్ పరీక్ష:కలెక్టర్ విజయక్రిష్ణన్



వయోజన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ డి.చిన్ని కృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిని మంజులవాణి, జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఏ పి డి వై. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి, మార్చి 15 (ప్రభాత వార్త) :**
జిల్లాలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అక్షరాంధ్ర లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా లిటరసీ న్యూమరసీ ఎసెస్మెట్ పరీక్ష ను జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. ముందుగా అనకాపల్లి పరిధిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన పరీక్షా కేంద్రాన్ని ఆమె స్వయంగా సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 24 మండలాలు, 2 మున్సిపాలిటీలు జీవీఎంసీ జోన్ పరిధిలో మొత్తం 2478 పరీక్షా కేంద్రాలలో 93,292 మంది అభ్యర్థులకు ఈ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. పరీక్షలు ఉదయం 10. గంటల నుండి సాయంత్రం 5. గంటల వరకు నిర్వహించబడగా, జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలు , జీవీఎంసీ పరిధిలో నూటికి నూరు శాతం (93292)హాజరుతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని పేర్కొన్నారు. జిల్లాను శత శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణను సమర్థవంతంగా సమన్వయంతో విజయవంతంగా నిర్వహించిన అధికారులు సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య అసిస్టెంట్ డైరెక్టర్ డి.చిన్ని కృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారిని మంజులవాణి, జీవీఎంసీ అనకాపల్లి జోన్ ఏ పి డి వై. సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా నిలిచిన "వెలగా ఈశ్వరరావు"

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిన్నదొడ్డిగళ్ళు నందు పదో తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు హాల్ టికెట్లను అందజేశారు. పరీక్షలకు కావాల్సిన సామాగ్రి అట్ట, పెన్నులు, పెన్సిల్లు వంటి సామానులను 50 మంది విద్యార్థులకు నక్కపల్లి మండల పరిషత్ అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు విద్యార్థులను ఆశీర్వదించి తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంటే జిల్లా మొదటి స్థానం పొందితే 10,000 ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మణరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బాలాజీ, ఇంగ్లీష్ ఉపాధ్యాయిలు వై వి రమణ, ఇతర ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా కిట్లు పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



ఈనెల పదహారు నుండి ప్రారంభంకానున్న పదవతరగతి పరీక్షలు కారణంగా స్థానిక మండలంలో దేవవరం ఉన్నతపాఠశాలలో శనివారం మద్యాహ్నం స్థానిక యువజన సంఘ సభ్యులు కురందాసు వెంకట రమణ, అప్పలరాజు, తదితర సభ్యుల ఆర్థిక సహకారంతో పరీక్షా సామగ్రిని విద్యార్థులకు అందజేశారు. హెచ్ ఎమ్. వేమగిరి నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 100 రోజుల ప్రణాళిక ను విద్యార్థులందరూ చక్కగా అవగాహన చేసుకున్నారని, ముఖ్యంగా షైనింగ్ స్టార్స్ తో పాటు రైజింగ్ స్టార్స్ లో కూడా అనూహ్యమైన ఫలితాలు ఇటీవల నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ ఫలితాలలో కనబడడం అభినందనీయమన్నారు. గత మూడునెలలుగా విద్యార్థులు అలుపెరుగని రీతిలో శ్రమించారని ఫలితాలుకూడా దానికి తగినట్లుగా మెరుగైన ఫలితాలు సాధించడానికి అవకాశం ఉందని ,వందరోజుల ప్రణాళిక పూర్తి స్థాయి అవగాహనతో విద్యార్థుల ముఖాలలో ఆనందం వెల్లివిరిసిందని, ఇదే ఉత్సాహంతో పరీక్షలు రాయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. వెంకటరావు, ప్రభావతి, లచ్చబాబు, నాగాచారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



నక్కపల్లి మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, అనారోగ్యం లేదా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగంగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు.!

**( నక్కపల్లి, ప్రభాతవార్త)**



గుట్టు చప్పుడు కాకుండా పక్క దారిలో మద్యం పట్టుకెళ్తున్నట్లు సీఐ జూరెడ్డి మురళి వచ్చిన ఖచ్చితమైన సమాచారం మేరకు నక్కపల్లి గ్రామం ఉప్మాక గ్రామ శివారులో తుని మండలం ఎస్. అన్నవరం గ్రామానికి చెందిన తుమ్మల చిన్న కృష్ణ అను వ్యక్తి నీ అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుంచి 52 మద్యం బాటిల్స్ స్వాధీనపరచుకొని వ్యక్తిపై శుక్రవారం సాయంత్రం కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మండలం లోని జానకయ్య పేట గ్రామంలో శనివారం జనసేన పార్టీ13 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఉపాధి హామీ పని కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి కురందాసు అప్పలరాజు, పంపనబోయిన తులసి రావు , చందక నానాజీ, మామిడి గణపతి, రాధాకృష్ణ ,ముల్లి శ్రీను, కొండలరావు, దేవర దుర్గాప్రసాద్, కరక నాని లు పాల్గొన్నారు.

## ఘనంగా వినియోగదారుల హక్కుల దినోత్సవం

**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి కొండయ్య వలసలోని విజ్ఞాన్ టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ కన్జ్యూమర్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు మరియు రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమైక్య జాయింట్ సెక్రటరీ కొర్రాయి నాగార్జున రావు హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం - 2019 గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, ఉత్పత్తుల వివరాలు పరిశీలించాలని, మోసపూరిత ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వినియోగదారులకు ఏవైనా సమస్యలు ఎదురైతే జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్లలో ఫిర్యాదు చేసుకోవచ్చని తెలిపారు. పిల్లల్లో మంచి అలవాట్లు, ప్రశ్నించే ధైర్యం ఉండాలని, తప్పు జరుగుతున్నప్పుడు దానిపై పోరాడగలిగితే భవిష్యత్తులో మోసపూరిత వస్తువులను వినియోగించకుండా ఉండగలమని తెలిపారు. ఈ కార్యక్రమం లో మానసి ట్రస్ట్ ప్రసాద్ , మహాత్మా గాంధీ సేవా సంస్థ ఫౌండర్ చెప్పా రామారావు, మాజీ అగనంపూడి గవర్నమెంట్ హాస్పిటల్ కమిటీ చైర్మన్ కొర్రాయి జగదీశ్వర్ రావు పాల్గొన్నారు. పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి: ఎంఇఓ నాగన్నదొర

**(నక్కపల్లి /అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**




ఈనెల 16 నుండి జరుగబోయే పదవతరగతి పరీక్షలకు మండలంలో నక్కపల్లి, బాలురు, హైస్కూల్, బాలికల హైస్కూల్, గురుకులం, వేంపాడు, గొడిచర్ల హైస్కూల్స్ కేంద్రాలుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారి2 తెలిపారు. మండలంలో 890 మంది బాలబాలికలు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ పరీక్షాకేంద్రంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారని,144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఈనెల 16 నుండి ఏప్రియల్ 1 వరకూ పరీక్షలు ఉదయం గం 0930 నుండి మద్యాహ్నం గం 1230 వరకూ జరుగుతాయన్నారు. పరీక్షాకేంద్రానికి కనీసం అరగంట ముందుగా నైనా చేరుకోవాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ తరగతి గది వద్ద త్రాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యపరిస్థితి పరిశీలిస్తామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉదయం గం 090) లకు ప్రవేశద్వారం వద్ద ఎటువంటి మెటీరియల్ లేకుండా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అట్ట, పెన్నులు, హాల్ టికెట్ తో మాత్రమే లోపలికి ప్రవేశం ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులెవరూ ఎటువంటి ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఈ పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసామని సీఐ జూరెడ్డి మురళి చెప్పారు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించాలని 144 సెక్షన్ అమల్లో ఉంటదని పేర్కొన్నారు.

## విజయ వినాయకుడిని దర్శించుకున్న పదో తరగతి విద్యార్థులు

**అనకాపల్లి మార్చి 15 (ప్రభాతవార్త)**



నేటి నుండి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థులు స్థానిక విజయ రామరాజుపేట గ్రామంలో కొలువై ఉన్న విజయ వినాయకుని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ సమన్వయకర్త ఆడారి కుమారస్వామి ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో విజయరామరాజుపేట ప్రాంతంలో సోమవారం 16వ తేదీని జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు వెళుతున్న విద్యార్థినీ విద్యార్థులను విజయ వినాయక దేవాలయంలో ప్రతి విద్యార్థి పేరు మీద గోత్రనామాలతో పూజా కార్యక్రమం గణపతి యొక్క ఆశీర్వచనం అందించి విజయరామరాజుపేట పెద్దలు పిల్లలను ఆశీర్వదించి అనంతరం ఆడారి కుమారస్వామి సొంత నిధులతో పిల్లలకు ఫ్లాంక్ ,స్కేల్ పెన్ను పెన్సిల్ మ్యాథమెటిక్స్ కిట్ పిల్లలకు ఉపయోగపడే సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ చైర్మన్ ఆళ్ల శివరాం సత్యనారాయణ, వైస్ చైర్మన్ బొబ్బిలి అప్పారావు, ఉపాధ్యక్షులు ఆళ్ల సూర్య రామకృష్ణ, పిట్ల బుడ్డిశ్వరరావు, పలక సత్యనారాయణ, పోలారపు త్రినాథ్ పాల్గొన్నారు.

## 6వ రాష్ట్ర మున్సిపల్ మహాసభలను జయప్రదం చేయాలి: ఏసుదాసు..

**ఎలమంచిలి ,మార్చి 15, ప్రభాతవార్త:**



రాజమండ్రిలో జరిగే ఆరవ రాష్ట్ర మున్సిపల్ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా ప్రధాన కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఇంజనీరింగ్ కార్మికుల తో ఏసుదాసు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి మూడు సంవత్స రాలకు ఒకసారి జరిగే ఈ మహాసభలు, ఈనెల 16,17,18, తేదీలలో రాజమండ్రిలో జరుగుతున్నాయని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన ఆర్థిక సరళీకరణ విధానాలను సర్వేయెగంగా అమలు చేస్తున్నాయని, మున్సిపల్ రంగంలో ఔట్సోర్సింగ్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంపు విషయంలో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ మహాసభల్లో అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలు పై నిర్దేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ యూనియన్ సభ్యులు టి సోంబాబు, పి సూరిబాబు, టి శ్రీనివాసరావు, కన్నాజి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



పదో తరగతి పరీక్షలకు పరీక్షలకు వెళుతున్న విద్యార్థులకు పిఏసిఎస్ డైరెక్టర్ సుంకర బాబ్జి ఆధ్వర్యంలో గొట్టువాడ పంచాయతీలో సుమారు 25 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టివాడ పార్టీ అధ్యక్షులు బండి రమణ, సీనియర్ నాయకులు బాల్యం రాంబాబు, పాల సంఘం అధ్యక్షులు చందనాడ అర్జున, ఈశ్వరరావు, గిరి ప్రసాద్, సోంబాబు , యువత పెద్దలు పాల్గొన్నారు.

## హోంమంత్రి అనిత పరామర్శ.!

**(నక్కపల్లి ,ప్రభాతవార్త)**



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించిన కాసులమ్మ భర్త మృతి పట్ల రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నక్కపల్లిలోని తన నివాసంలో కుటుంబ సభ్యురాలిలా ఉంటూ సేవలందిస్తున్న కాసులమ్మ కుటుంబానికి ఈ ఘటన తీరని లోటు అని ఆమె పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కాసులమ్మ భర్తను ప్రాణాపాయం నుంచి కాపాడేందుకు మెరుగైన వైద్య చికిత్స కోసం విశాఖపట్నంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి అన్ని రకాలుగా ప్రయత్నించినప్పటికీ ఆయన ప్రాణాలు నిలవకపోవడం చాలా బాధాకరమని మంత్రి అనిత అన్నారు. ఈ సందర్భంగా ఈరోజు మంత్రి అనిత సారిపల్లిపాలెంలో కాసులమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ఆమె తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరిక్ అసైన్మెంట్

**ఎలమంచిలి మార్చ్ 15 ప్రభాతవార్త:**




పట్టణంలోని పురపాలక సంఘ పరిధిలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ సరోజినీ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర ఉల్లాస్ కార్యక్రమంలో అభ్యాసకులకు 45 సెంటర్లలో పరీక్షలు నిర్వహించారు. మున్సిపాలిటీలోని ఎంపీపీ స్కూల్ అంగనవాడి సెంటర్లు సచివాలయ లలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగిందని మెప్మా సీఎం ఎం పద్మావతి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 4003 మంది అభ్యాసకులు ఉండగా 400 మంది వాలంటీర్లు వీరికి ఇప్పటివరకు వయోజన విద్యను అందించడం దీనిలో భాగంగా ఆదివారం 4003 మంది అభ్యాసకులకు ఆఖరి పరీక్షలు నిర్వహించారు. ఇన్విజిలేటర్లుగా మెప్మా ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారని సీఎం ఎం పద్మావతి తెలిపారు. మొత్తం 4003 మంది అభ్యాసకులు ఈ యొక్క 45 సెంటర్లలో పరీక్షలు రాయడం జరిగింది. అభ్యాసకులు అందరూ 100 హాజరయ్యి పరీక్షలు రాశారని, పరీక్షా కేంద్రాలన్నీ పర్యవేక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఓ లు, సచివాలయ వెల్ఫేర్ సెక్రటరీలు, ఆర్పీలు అంగన్వాడి టీచర్లు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది.

## నేటి నుండి పదో తరగతి పరీక్షలకు ..

- సర్వం సిద్ధం... నాలుగు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి...

**ఎలమంచిలి, మార్చి 15, ప్రభాతవార్త :**



నేటి నుండి ప్రారంభం కానున్న పదో తరగతి ప్రభుత్వ పరీక్షల కోసం పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాలు సర్వం సిద్ధమయ్యాయి. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విద్యాశాఖ అధికారులు అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి కేంద్రంలోనూ చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. విద్యార్థులకు సరిపడా బెంచీలు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా గదులను సిద్ధం చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తితే తక్షణమే స్పందించేందుకు ప్రతి సెంటర్ వద్ద ఏఎన్ఎం ప్రాథమిక చికిత్స కిట్‌లను అందుబాటులో ఉంచుతున్నారు . పరీక్షలు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు జరుగనున్నాయి. విద్యార్థులను ఉదయం 8:30 గంటల నుండే కేంద్రాల్లోకి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. మొబైల్ ఫోన్లు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి అనుమతించరు. సెంటర్లకు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పరీక్ష పత్రాలు పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు. ఇప్పటికే ఇన్విజిలెటర్లను నియమించి శిక్షణ ఇచ్చారు. ఈ పర్యాయం ప్రయివేటు టీచర్లను కూడా నియమించారు. పరీక్ష సెంటర్ ఉన్న పాఠశాల లో మధ్యాహ్నం ఒంటి గంట నుండి ఐదు వరకు తరగతులు నిర్వహిస్తారు. ఓపెన్ టెన్త్ క్లాస్ పరీక్షలు సోమవారం నుండే ప్రారంభం అవుతున్నాయి. సేయింట్ మర్సీ, గర్ల్స్ హై స్కూల్ ల్లో వీటికి రెగ్యులర్ తో పాటు సెంటర్లు ఏర్పాటు చేశారు.

## 3.70 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**అనకాపల్లి మార్చి 15:(ప్రభాత వార్త)**



అనకాపల్లి జీవీఎంసీ జోన్ 81 వ వార్డు లో 3.70 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఆదివారం మాజీమంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, గ్రేటర్ విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా త్వరలో పునర్ ప్రారంభం కానున్న రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం పనులను పరీక్షించారు. అనకాపల్లి జీవీఎంసీ, రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నుండి ఏడి స్కూల్ ఫుల్ బాగ్ రోడ్ సుమారు 50 లక్షల రూపాయలతో సిసి రోడ్డు , కాలువ నిర్మించుట కొరకు రోడ్డు ప్రారంభోత్సవం, ఫుల్ బాగ్ రోడ్డు నుండి పూడిమడక రోడ్డు వరకు సుమారు 99.40 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణం నకు శంకుస్థాపన, శ్రీ మరిడిమాంబ అమ్మవారి గుడి వద్ద జేఎల్ స్కూల్ నుండి బైపాస్ రోడ్డు వరకు రోడ్డు కాలవలు, కల్వర్టులు సుమారు 123.55 లక్షల రూపాయలతో నిర్మాణం నకు శంకుస్థాపన, కొత్తపేట రామాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు రోడ్డు కాలవలు, కల్వర్టులు సుమారు 93.30 లక్షల రూపాయలతో నిర్మాణం నకు శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, 81వ వార్డ్ కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు, జీవీఎంసీ కమిషనర్ చక్రవర్తి, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**కశింకోట మార్చి 15, ప్రభాతవార్త;**



మండలంలోని జమాదులపాలెం గ్రామంలోని ఆదివారం, వైయస్సార్సీపి మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ ఒమ్మి గంగునాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, కంటి వైద్య శిబిరాన్ని, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు మలసాల కిషోర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కంటి లోపంతో పాటు కంటి వ్యాధులు దూరం అవుతాయి అన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చిన్నప్పటినుంచి కంటిపట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.. అలాగే కంటి లోపాలు రాకుండా పాలు గుడ్డు ఆకుకూర క్యారెట్ పౌష్టికాహారాలు ఆహారంలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ కంటి వైద్య శిబిరానికి 98 మంది హాజరయ్యారు. వీరికి సాయి రాజా వెల్ఫర్ ట్రస్ట్ కంటి డాక్టర్ అరుణ పరీక్షలు నిర్వహించారు. అందులో 36 మందిని గుర్తించి వారికి ఆపరేషన్‌లు అవసరమని, 30 మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించారు. వీరికి రాజా ఆప్టికల్స్ కంటి ఆసుపత్రి అధినేత పూసర్ల రాజా కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించిన వారికి, ఆపరేషన్లు చేయిస్తామని, కంటి అద్దాలు అవసరం ఉన్న వారికి 50 రాయితీతో, అద్దాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఉగ్గిని పాలెం సర్పంచ్ కలగ గున్నయ్య నాయుడు, అనకాపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కరక సోమి నాయుడు, గ్రామ సర్పంచ్ కరక రాజ్యలక్ష్మి శేషు, ఎంపీటీసీ గూడుపు లక్ష్మీరాజు, సానబోయిన శ్రీను, ఒమ్మి లోవరాజు, బొట్టా నాగఅప్పారావు, ఒమ్మి సూరి బాబు, ఒమ్మి లోవరాజు, కరకపోలి నాయుడు, కోన శివ, ఆంధ్రనర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

ong-11._ong-11..qxd 3/16/2026 1:26 AM Page 1






## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,మార్చి15, (ప్రభాతవార్త)



గిరిజన ఆరాధ్య దైవం కోరికలు తీర్చే కొంగుబంగారం పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాడేరు మెడికల్ ఆఫీసర్ మరియు విశాఖపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కటారి వెంకటరమణ చేతుల మీదుగా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు ఆలయ కమిటీ సభ్యులు చల్ల రామకృష్ణ బోనంగి వెంకటరమణ కిల్లు రాధాకృష్ణన్ నాయుడు కిల్లు చంద్రమోహన్ కుమార్ బింగినపల్లి హరిబాబు జంపరంగి సత్తిబాబు కూర రాము లకే రత్న బాయ్ వలసి రమణమ్మ మోద స్వరూప సరోజ తదితరులు పాల్గొన్నారు

## ఆర్చరీలో మెరిసిన "యశస్వి పూడి"

పాడేరు,మార్చ్15, (ప్రభాతవార్త)



అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలో పాడేరు శ్రీ మోదమాంబ హైస్కూల్ విద్యార్థిని యశస్వి పూడి సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్: నాగమణి ఘట్టా ,సిబ్బంది మరియు ఆర్చరీ కోచ్ అడపా సుధాకర్ నాయుడు అభినందించారు

## పాడేరు శ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న చిత్తూరు జేసి చిట్టపులి నరేంద్ర పడాల్

పాడేరు,మార్చి15, (ప్రభాతవార్త)



పాడేరు గిరిజన హారతి దైవం కోరికలు తీర్చే కొంగు బంగారం గా పేరుగాంచిన శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ ముమ్మవారిని నూతన ఐఏఎస్ అధికారి చిత్తూరు జాయింట్ కలెక్టర్ చిట్టపులి నరేంద్ర పడాల్ వారి కుటుంబ సభ్యులకు అమ్మవారిని ఆదివారం దర్శించుకున్నారు. వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వ తీర్థ ప్రసాదాలను ప్రధాన అర్చకులు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## నేటి నుంచి టెన్త్ పరీక్షలు

**పకడ్బందీగా పరీక్షలకు విద్యాశాఖఅధికారులు ఏర్పాట్లు.. టెన్త్ పరీక్షలకు 11,988 విద్యార్థులు:**

పాడేరు,మార్చి15, ప్రభాతవార్త:



అల్లూరి జేల్లాలో పదవ తరగతి పరీక్షలకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. ఈ నెల 16వ తేదీ సోమవారం నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకూ టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. ఉమ్మడి అల్లూరి జిల్లాలో 72 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా అల్లూరి జిల్లాలో 44,పరీక్షా కేంద్రాలను కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాలో 28 టెన్త్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. టెన్త్ పరీక్షలు ఉదయం 9. 30 గంటల నుంచి మధ్యాహ్నాం 12.45 గంటల వరకూ పరీక్షలు జరగను న్నాయి. అల్లూరి,పోలవరం జిల్లాల్లో 11,988 మంది విద్యార్థులు టెన్త్ పరీక్షలకు రాయనున్నారు. పరీక్ష కేంద్రాల్లో 72 మంది సీఎస్లు, 72 మంది కేంద్రాల్లో సీసీ డీవోలు, 653 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.సమస్యాత్మక ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో సి సి కెమెరాలను ఏర్పాటు చేసి పరీక్షలను ప్రయవేక్షించనున్నారు.ఎనిమిది ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కేంద్రాలను పర్యవేక్షిం చనున్నాయి. ప్రతి కేంద్రానికి అదనంగా " ఓ ప్రత్యేకాధికారిని నియమించారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బం దీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు పేర్కొన్నారు. సి సి కెమెరాలు ఏర్పాటు చేసి నకేంద్రాలు: అనంతగిరి శివలింగపురం ఆశ్ర మహైస్కూల్ లో 9 సి సి కెమెరాలు ఏర్పాటు చేయగా అరకు వ్యాలీ కొత్తభలుగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల 12 సి సి కెమెరాలు,ముంచంగిపుట్టు మండలం జోళాపుట్టు జెడ్పీ స్కూల్ లో 9 సి సి కెమెరాలు,జీకేవీధి మండలం అప్పర్ సీలేరు ఏపీ టీ డబ్ల్యూ అర్ ఎస్ స్కూల్ 12 సి సి కెమెరాలు,కొయ్యూరు ఏపీ డబ్ల్యూ ఆశ్రమ స్కూల్ 10 కి కి కెమెరాలు,మారేడుమిల్లి బిడులూరు స్కూల్ లో 6 సి సి కెమెరాలు వి ఆర్ పురం సున్నం వారి గూడెం స్కూల్ లో 6 సి సి కెమెరాలు ఎటపాక గౌరిదేవీపేట స్కూల్ లో 6 సి సి కెమెరాలతో టెన్త్ పరీక్షలు పర్యవేక్షణ చేస్తున్నామని ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్టు జిల్లా విద్యాశాఖ అధికారి రామకృష్ణారావు తెలియజేశారు.

## మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,మార్చి15, ప్రభాతవార్త:



రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి జన్మదిన వేడుకలకు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హాజరయ్యారు. సాలూరులోని మంత్రి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిడారి శ్రావణ్ కుమార్ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కి పూల మొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గిరిజనులు, మహిళలు మరియు శిశువుల సంక్షేమం కోసం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ మంత్రి కి శ్రావణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యులు సాయిరాం, మాజీ పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు బుజ్జి బాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనంద రావు, అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గాలి నర్సిముర్తి, బాకూరు సర్పంచ్ వెంకట రమణ రాజు, దారేలా సర్పంచ్ పాండు రంగ స్వామి, మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, టీడీపీ నాయకులు రమేష్, అప్పల రాజు, చిరంజీవి, రవీంద్ర ప్రసాద్, గంగులు సుందరరావు, సుశీల, పార్వతీపురం జీసీసీ డీఎం రామారావు,పార్వతీపురం,సాలూరు జీసీసీ మేనేజర్లు,సిబ్బంది శ్రీదేవి పాల్గొన్నారు.

## టెండర్ కాలం పెంపు: ఇన్చార్జి జాయింట్ కలెక్టర్

పాడేరు,మార్చ్15, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా లో ఇంటిగ్రేటెడ్ వేసైడ్ సదుపాయాలు మరియు గిరిజన జీవనోపాధి ఏజెన్సీ ప్రతిపాదన కోసం టెండర్ నోటిఫికేషన్స్ ఫిబ్రవరి 9వతేదీ జారీ చేస్తూ చివరి తేదీ మార్చి 16 అని జారీ చేయగా ఈ తేదీని 23వ తేదీ మధ్యాహ్నాం ఒంటిగంట వరకు కాలం పొడిగింపు జరిగిందని అల్లూరి జిల్లా ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా ప్రొక్యూర్మెంట్ కమిటీ, చైర్మన్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

### జిల్లాలో 10వ తరగతి పరీక్షల నిర్వహణకు

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు: జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్

పాడేరు,మార్చి25, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10వ తరగతి (ఎస్ఎస్ సి) పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు ఆయన తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంచబడింది. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ (ఫోటోకాపీ) దుకాణాలు పరీక్షల సమయంలో మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించర న్నారు. పరీక్షల విధులకు నియమించబడిన ఇన్విజిలేటర్లు మరియు సిబ్బంది మాత్రమే కేంద్రాలలోకి ప్రవేశించేందుకు అనుమతి ఉంటుందని ఎస్పీ తెలిపారు.అలాగే పరీక్షలు రాసే విద్యార్థులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరీక్షా నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆయన సూచించారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. 10వ తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ప్రతిరోజూ ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించబడతాయన్నారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రశాంతంగా జరిగేలా పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రశ్నపత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామన్నారు ప్రశ్నపత్రాలను పరీక్షా కేంద్రాలకు తరలించే సమయంలో మరియు సమాధాన పత్రాలను సేకరించే సమయంలో పోలీసు ఎస్కార్ట్ అందించబడుతుందన్నారు.సెక్షన్ 144 అమల్లో ఉండడంతో పరీక్షా కేంద్రాల వద్ద బయటి వ్యక్తులు గుమికూడకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నాడు. అలాగే మాస్ కాపీయింగ్ లేదా ఇతర అక్రమాలకు అవకాశం లేకుండా జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షల సమయంలో మొబైల్ పట్రోలింగ్ బృందాలు మరియు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తాయనీ ఎస్పీ తెలిపారు.పరీక్షల సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నాడు విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ముందుగానే పంపించాలని ఎస్పీ సూచించారు.పరీక్షా విధుల్లో ఉన్న అధికారులు మరియు విద్యార్థులు అందరూ పరీక్షా నియమాలు కచ్చితంగా పాటించాలి. ఇన్విజిలేటర్లు మరియు అధికారిక సిబ్బంది తప్ప ఇతరులు కేంద్రాల్లోకి అనుమతిం చరాదన్నారువిద్యార్థులు చీట్లు, పుస్తకాలు లేదా ఇతర అనధికారిక వస్తువులు తీసుకురావడం నిషేధం. మాస్ కాపీయింగ్ లేదా ఇతర అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామణి ఎస్పీ స్పష్టం చేసారు. అదనంగా, ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ,ఎస్ ఎస్ సి మార్చి 2026 పరీక్షలు కూడా మార్చి 16 నుంచి మార్చి 28 వరకు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు నిర్వహించబడతాయన్నారు.ఈ పరీక్షలలో కూడా అన్ని నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలోని ఏ పరీక్షా కేంద్రం సమీపంలో అనుమానాస్పద సంఘటనలు జరిగినా వెంటనే 100 లేదా 112 కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ ప్రజలను ఎస్పీ కోరారు. ముఖ్య సూచనలు: : అన్ని పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమల్లో ఉంటుంది.. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు పరీక్షల సమయంలో మూసివేయాలి.. ఇన్విజిలేటర్లు మరియు అధికారిక సిబ్బంది మాత్రమే కేంద్రాల్లోకి అనుమతి.. అనుమతి లేని వ్యక్తులు కేంద్రాల వద్ద గుమికూడరాదు.. విద్యార్థులు చీట్లు, పుస్తకాలు లేదా ఇతర నిషేధిత వస్తువులు తీసుకురావద్దు... మాస్ కాపీయింగ్ లేదా ఇతర అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు.. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి.. తల్లిదండ్రులు పిల్లలను ముందుగానే కేంద్రాలకు పంపాలి... అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే 100 లేదా 112 కు సమాచారం ఇవ్వాలనీ జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ సూచించారు.

## డిసిఎం పవన్ కళ్యాణ్ పర్యటన ఓ మధుర జ్ఞాపకం

**- ఏపీ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా.వంపూరు గంగులయ్య:**

పాడేరు,మార్చి15, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా పాడేరు మండలం కాడేలు పంచాయతీ వర్తనపల్లి, వంటలమామిడి పంచాయతీ నందిగరువు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన ఓ మధుర జ్ఞాపకంగా చెప్పొచ్చు. పట్టుమని 200 మంది జనాభా లేని గ్రామంలో ఉప ముఖ్యమంత్రి స్థాయి నాయకులు పర్యటించడం ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలోనే తొలిసారి. ఏపీ జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. గిరిజనులతో మాటామంతి కార్యక్రమం నిర్వహించడం 78 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇదే ప్రథమం. ఎన్నికల సమయంలో ఓట్లు అడిగేందుకు నాయకులు వెళ్లడమే తప్ప గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధిని చెప్పేందుకు గాని చేయాల్సిన అభివృద్ధి గురించి తెలుసుకోవడానికి గాని ఎమ్మెల్యే స్థాయి నాయకులు కూడా వెళ్ళని ప్రదేశానికి ఉప ముఖ్యమంత్రి వెళ్లడం చారిత్రాత్మకం అని గంగులయ్య అన్నారు .జీవో నెంబర్ 3 పునరుద్ధరణ సి ఎం తో మాట్లాడి క్యాబినెట్ చర్చిస్తామని.., సిఆర్టి లు కొంతమందిని మాత్రమే క్రమబద్ధీకరించడంలో జరిగిన లోపాలను సరి చేసేందుకు సంబంధిత విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తానని భరోసా ఇవ్వడం.. గృహ నిర్మాణ శాఖలో కాంట్రాక్ట్ విధానంలో చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ల జీతాల విషయంలో కూడా ప్రభుత్వంతో చర్చిస్తానని డీసీఎం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నాకు జన్మనిచ్చిన వర్తనాపల్లి గ్రామంలో పవన్ కళ్యాణ్ అమితమైన ప్రేమ చూపించారని చెప్పేందుకు సంతోషిస్తున్నా మన్నారు వర్తనాపల్లి గ్రామం మొత్తం ఆయన కలియ తిరుగుతూ ఆయనకు కనిపించిన ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ సమస్యను అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వర్తనాపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ, రచ్చబండ పరిస్థితులపై స్వయంగా అధ్యయనం చేయడం... గ్రామంలో శివాలయాన్ని సందర్శించి స్థానిక ప్రజలతో ముచ్చటించడం జరిగింది. ఇవి మాకు ఎంతో అనుభూతిని, ఆనందాన్ని ఇచ్చింది. నా సొంత గ్రామంలో ఉపముఖ్యమంత్రి వర్యులు మా పార్టీ అధినేత ఇంత ఎక్కువ సమయం గడపడం ఒక అదృష్టంగానే భావిస్తున్నామన్నారు. ఆదివాసి కుగ్రామంలో ఆర్భాటాలకు తావు లేకుండా జనసేన ఆవిర్భావ దినోత్సవం జరుపు కోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే ఆర్భాటాలకు తావు లేకుండా నిరాడంబరంగా ఆదివాసీ గ్రామంలో ఎటువంటి కల్మషం లేని గిరిజనుల ఆశీర్వాదాలు మధ్య ఈ వేడుక జరగడం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఇది మా గిరిజనులు, అల్లూరి జిల్లా చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామణి చైర్మన్ వంపూరు గంగులయ్య అన్నారు.

## జాతీయ మత్స్యకార సంఘంలో పలువురికి చోటు.!

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా "కోవిరి వెంకటేష్"**

**(అడ్డురోడ్డు, ప్రభాతవార్త)**

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు అధ్యక్షతనఆదివారం నక్కపల్లి సుబ్బిరామిరెడ్డి కల్యాణ మండపం లో జరిగిన సమావేశంలో రాష్ట్ర జిల్లా కమిటీలను ప్రకటించారు పాయకరావుపేట నియోజకవర్గం ఈ కమిటీల్లో పెద్దచోటు వేశారు.అనకాపల్లి జిల్లా, అధ్యక్షులుగా ఎరిపిల్ల అప్పలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా చేపల తాతాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కోవిరి వెంకటేష్, సహాయ కార్యదర్శిగా ఎం. జగ్గారావు లను ఏకగ్రీవంగా నియమిం చారు.మత్స్యకారకారుల సమస్యలు పై పని చేయాలన్నాను. మత్స్యకారులను ప్రభుత్వాలు గుర్తించి మత్స్యకారులకు70 శాతం సబ్సిడి పై వలలు, బోట్లు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాసుపల్లి జానకి రామ్,పిక్కి కొర్లయ్య, సూర్యారావు, రాజు, చేపలకోటమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.కాశీ రమణ, నక్కపల్లి మండల అధ్యక్షులుమై లిపిల్లికామేష్, మహిళా అధ్యక్షులుపిక్కి పైడితల్లి,యస్. రాయవరం అధ్యక్షులు వి. కోదండరావు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు పర్యటనలో ఆదివాసీల ప్రధాన సమస్యలపై స్పందించని డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్: సి పి ఎం జిల్లా కార్యదర్శి అప్పల నరస

పాడేరు,మార్చి15, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పీఠంలో ఉన్న పవన్ కళ్యాణ్ శనివారం పాడేరు మండలం నందిగరువు గ్రామంలో పర్యటించి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివాసీ సోదర సోదరీమణులతో జరుపుకున్నారనీ అయితే ఆదివాసీల ప్రధానమైన అంశాలపై స్పందిస్తారని ఆశించామని. అల్లూరి జిల్లా సిపిఐ(ఎం) పార్టీ ప్రధాన కార్యదర్శి పీ. అప్పల నరస పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ప్రధాన అంశాలపై మాట్లాడకపోవడం ఆదివాసీ ప్రజల్లో నిరాశను కలిగించిందన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీల్లో ఆదివాసులకు 100 రిజర్వేషన్ కల్పించడం ఒక ముఖ్యమైన అంశం. ఈ హామీ అమలుపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు లేవు.ప్రస్తావన కూడ లేదు.అటవీ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఇచ్చిన అటవీ పర్యావరణ అనుమతులను రద్దు చేయాలనే ఆదివాసీల డిమాండ్‌పై కూడా స్పందన లేదు. బాక్సైట్ తవ్వకాలు ఆదివాసీల జీవనోపాధిని, పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయనే ఆందోళనలు బలంగా ఉన్నాయి. గతంలోనే బాక్సైట్ మైనింగ్‌పై ఆయన వ్యతిరేకత చూపినప్పటికీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న తర్వాత ఈ అంశంపై నిశ్శబ్దం ఆశ్చర్యకరమన్నాడు. ప్రధాని జన్మన్ పథకం కింద పార్టిక్యులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్ ఆదివాసులకు హౌసింగ్ సౌకర్యాల కోసం చెల్లించాల్సిన బకాయి మొత్తాలు ఇంకా పూర్తిగా చెల్లించబడలేదు. ఇతర ప్రధాన ఆదివాసి సమస్యలు – వంజంగి పంచాయితీలో ఫారెస్ట్ అధికారులు ఏకోటూరిజం పేరుతో ఆదివాసుల భూములపై దౌర్జన్యాలు చేస్తున్నారనే ఆరోపణలు – ఇంకా పరిష్కారం కాలేదు. ఆదివాసీలు కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఎంతో విశ్వాసం, ఆశలు పెంచుకున్నారు. కానీ, ఈ పర్యటనలో ప్రధాన సమస్యలపై మాట్లాడకపోవడం వారి ఆశలపై నీళ్లు జల్లినట్లైంది. ఆదివాసీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, హామీలను అమలు చేయాలని సిపిఐ(ఎం) పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

## పురిటి నొప్పులతో డోలీలో కటిక చీకటిలో గిరిజన మహిళ

**- మార్గమధ్యలో ప్రశవం: తల్లిబిడ్డ క్షేమం: లక్కపాడు గ్రామానికి రోడ్డు నిర్మించండి:**

పాడేరు,మార్చి15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలం వంతల పంచాయితీ లక్కపాడు గ్రామంలో శనివారం రాత్రి పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ పాంగి సునీత ను డోలిలో కట్టుకొని కటిక చీకటిలో అటవీ మార్గం గుండా సుమారు ఐదు కిలోమీటర్ల దూరం బంధువుల సహాయంతో మోసుకెళ్లారు, పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో మార్గం మధ్యలో గర్భిణీ డెలివరీ అయ్యి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు,రోడ్డు రవాణా సౌకర్యం లేకపోవడంతో డోలి మోత లు పై గిరిజనలు ఆధారపడాల్సి వస్తుంది, లక్కపాడు గ్రామం నుంచి బంగరమెట్ట రహదారి చింతగుండల మధ్యగరువు వరకు తీసుకెళ్లారు అక్కడ నుంచి ప్రైవేటు జీపులో పాడేరు ఆసుపత్రికి తరలించారు, ప్రభుత్వాలు మారుతున్న మా బ్రతుకులు మారడం లేదు అని ఆయా గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు, గతంలో కూడా సుఖ ప్రసవాలు జరగకపోవడంతో అనేకమంది మరణించారు, ఇప్పటికైనా ప్రభుత్వం లక్కపాడు గ్రామానికి రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారు



## నేటి నుండి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షలు

### ఏటి డబ్ల్యూ వెంకటరమణ

డుంబ్రిగూడ: మార్చి: 15:(ప్రభాతవార్త):

మండలంలోని నేటి నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు కానున్నాయని స్థానిక హెచ్ డబ్ల్యు ఓ వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి మండలంలోని తొమ్మిది ఆశ్రమ పాఠశాల లోని 595 మంది విద్యార్థి నీ, విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఇక్కడి కేంద్రంలోని 360 మంది విద్యార్థినిలు, 235 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు

# పవన్ పర్యటనతో ఒరిగిందేంటి?



- **వాస్తవాలను దాచి అసత్య ప్రచారాలతో జగన్‌పై గిరిజనుల్లో ఉన్న ప్రేమను తగ్గించలేరు..**
- **గిరిజన ఆదివాసీ బిడ్డలంతా జగన్మోహన్ రెడ్డి పక్షనే..**
- **రానున్న సంస్థ గత ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏంటో చూపిస్తాం...**
- **ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ సుభద్ర**

ముంచంగిపుట్టు మార్చి 15 (ప్రభాతవార్త)

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటనతో అల్లూరి సీతారామరాజు జిల్లాకు గాని పాడేరు మండలం నందిగరువుకు గాని కొత్తగా ఒరిగిందేమిటని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైయస్సార్సీపీ ఉత్తరాంధ్ర మహిళా విభాగం అధ్యక్షులు జల్లిపల్లి సుభద్ర అన్నారు. పవన్ కళ్యాణ్ పాడేరు మండలం నందిగరువు గ్రామంలో పర్యటించి జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు... అక్కడ గిరిజనులతో మాట మంతి కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో సుభద్ర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన పార్టీ కార్యక్రమాన్ని అధికారుల సమక్షంలో ప్రభుత్వ ధనాన్ని వృధా చేస్తూ జనసేన ఆవిర్భావ దినోత్సవం ఎలా నిర్వహిస్తారని ఆమె ప్రశ్నించారు. ఇది పార్టీ కార్యక్రమా? ప్రభుత్వ కార్యక్రమా? అనేది దానిపై స్పష్టత అవ్వాలని డిమాండ్ చేశారు. పార్టీ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఎందుకు నిమగ్నం చేశారని ప్రశ్నించారు. గిరిజనులతో మాటామంతి నిర్వహించినప్పుడు ప్రభుత్వం వచ్చి రెండేళ్లయినా కొత్త పెన్షన్లు మంజూరు చేయలేదని ఓ మహిళ నిలదీస్తే ఆమెపై ఆగ్రహించుకున్నారే తప్ప జరిగిన పొరపాటున సరిదిద్దుకునే ప్రయత్నం చేయకపోవడం దుర్మార్గమన్నారు. రెండేళ్లయిన ఒక కొత్త పెన్షన్ కూడా ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయిన విషయాన్ని ఆ వితంతువు గుర్తు చేసిందని ఆమెపై పవన్ కళ్యాణ్ చెర్రు బుర్రు లాడడం ఎంతవరకు సరైన విధానం అన్నారు. నందిగరువు గ్రామానికి ఉపముఖ్యమంత్రి వచ్చి కొత్తగా ఇప్పుడు ఏమైనా మంజూరు చేశారా? ఇప్పటికే మంజూరైన రోడ్లు పరిశీలించడం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనానం వృధా చేసి రావడం అవసరమా? అని నిలదీశారు. ప్రభుత్వ లోపాలను గిరిజనులు ప్రశ్నిస్తుంటే వాటిని జీర్ణించుకునే ఓపిక కూడా లేని వ్యక్తి ఉప ముఖ్యమంత్రిగా అనర్హుడు అన్నారు. జీవో నెంబర్ 3 ఎందుకు అమలు చేయలేకపోయారని ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ల అవుతున్న జీవో నెంబర్ 3 అమలు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. సిఆర్టిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి జీవో నెంబర్ మూడు అమలు చేయకపోవడం వల్ల జరిగిన నష్టాన్ని వివరించినా అసలు ఆ అంశం గురించి పవన్ కి అవగాహన లేద న్నారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ మూడును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పుడు దాని గురించి ఊసే లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. పనులు చేయకుండానే ముందస్తు ఉపాధి బిల్లులు ఎలా చెల్లించేస్తారు..... అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో రూ. 200 కోట్లకు పైబడి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన పనులకు అసలు తట్టెడు మట్టి కూడా వెయ్యలేని వాటికి ముందస్తుగా కాంట్రాక్టర్లకు బిల్లులు ఎలా చెల్లించారని పవన్ కళ్యాణ్ ను సుభద్ర ప్రశ్నించారు.ఈ అంశంపై అనేకమంది గిరిజనులు ఆయనకు విన్నవించాలని వచ్చిన వారిని ఎవరిని తన దరికి కూడా చేరనివ్వక పోవడం విచారకరమన్నారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి అది తన శాఖకు సంబంధించిన పరిధిలో అయినా సరే కాంట్రాక్టర్ జేబులు నింపడం కోసం కూటమి ప్రభుత్వం ముందస్తుగా చెల్లించడంపై ఎందుకు కనీసం ఒక్క మాట కూడా ఆడలేదన్నారు. ఉప ముఖ్యమంత్రి వస్తున్నారంటే జిల్లాకు ఎంతో కొంత మేలు జరుగుతుందనే ఆశతో ఉంటారని కనీసం ఒక రూపాయి కూడా విదల్చకుండా దానిపై ఒక ప్రకటన కూడా చేయకుండా ప్రజాధనాన్ని వృధా చేసే ఈ పర్యటన వల్ల ఉపయోగం ఏంటి అన్నారు. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపింది జగనే గిరిజన ప్రాంతంలో ముఖ్యంగా పి.వి.టి.జి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆలోచన మొదట చేసింది మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డినని సుభద్ర పేర్కొన్నారు. ఈ విషయం పవన్ కళ్యాణ్‌కి తెలియక గిరిజన దగ్గర అసత్యాలు చెబుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేకంగా చర్చించి పివిటిజి గ్రామాల్లో జెన్ మన్ యోజన గృహాలు, రహదారులు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, తాగునీటి వంటి సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక కార్యాచరణ చేసిన తొలి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.ఈ విషయం ప్రతిఒక్క ఆదివాసీకి తెలుసనని ఆమె అన్నారు. పవన్ కళ్యాణ్ వాస్తవాలను దాచి అసత్యాలు ప్రచారం చేసినంత మాత్రాన జగన్‌పై ఆదివాసీల్లో ఉన్న ప్రేమను తగ్గించలేరన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు, బూటకపు మాటలు ఎన్ని చెప్పినా గిరిజనులంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, జగన్మోహన్ రెడ్డి పక్షమేనని,రానున్న సంస్థాగత ఎన్నికల్లో వైసీపీ సత్తా ఏంటో గిరిజన ప్రాంతంలో గిరిజన ఆదివాసి బిడ్డలే చూపిస్తారని ఆమె పేర్కొన్నారు.

ong-12_ong-12.qxd 3/16/2026 1:26 AM Page 1



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

(నక్కపల్లి, ప్రభాతవార్త )




రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు రాష్ట్ర హోం మంత్రివర్యులు వంగలపూడి అనితమ్మ స్వగృహం నందు పాయకరావుపేట నియోజవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా అందజేశారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన గోసల దుర్గయ్య కు 50636, చోడిపల్లి సత్యవతి కు 35000, రూపాయలు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిక్కి శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు పిక్కి రాంబాబు, టిడిపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి కోదండారావు (బుజ్జి), యూనిట్ ఇంచార్జ్ వాసపల్లి శివాజీ, పిక్కి కొండలరావు, సిరి పల్లి అప్పలరాజు, కోవిరి వెంకటేష్, చేపల రామకృష్ణ, పిక్కి గోపి, కారే తాతాజీ, బొంది దార్ల, తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా మర్చంట్ అసోసియేషన్ సంఘ అధ్యక్షుడుగా లింగంపల్లి శ్రీనివాస్..

**ఎలమంచిలి ,మార్చి 15, ప్రభాతవార్త:**



ఎలమంచిలి కిరాణా మర్చంట్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షుడిగా లింగంపల్లి శ్రీనివాసరావు నాలుగో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కిరాణా వర్తక సంఘ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అభివృద్ధిపై ప్రతినిధులు సభ్యులు చర్చించారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా నేతి నూకరాజు, అధ్యక్షుడిగా లింగంపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శిగా భరత్, కోశాధికారిగా గోపిశెట్టిమురళి తోపాటు మరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

## అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి అండ

**అనకాపల్లి మార్చి 15 :(ప్రభాతవార్త)**



అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఆర్థికంగా అండగా నిలుస్తుందని అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక జీవీఎంసీ 80వార్డు, గవరపాలెంలో సీఎం సహాయనిది నుండి మంజూరైన 12మందికి 10లక్షల 42వేల రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం లబ్ధిదారులకు స్వయంగా ఆయన అందజేశారు. జీవీఎంసీ 80వ వార్డు, గవరపాలెంలోని పీలా వారి వీధి గైరమ్మ గుడి వద్ద 80వ వార్డు టీడీపీ ఇంచార్జీ బి ఎస్ ఎం కె జోగి నాయుడు అధ్యక్షతన జరిగిన సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం,అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న ఘనత నారా చంద్రబాబు , పవన్ కళ్యాణ్ కే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**కసింకోట, మార్చి 15, ప్రభాతవార్త;**



పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి జరగబోవు తలనములకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ ఆదివారం కసింకోట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆదివారం సందర్శించి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి నిర్భయంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. తనదైన శైలిలో విద్యార్థులను ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టుకున్నారు. అంతకుముందు అనకాపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ పాఠశాల నందు ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమును , కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు. ఈమె వెంట జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, డి ఎల్ డి ఓ మంజుశ్రీ, డిప్యూటీ డీఈవో అప్పారావు, పరీక్షల నిర్వహణ అధికారి ఏ .శ్రీధర్ రెడ్డి, సిసి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో సిహెచ్. చంద్రశేఖర రావు, తాహసిల్దార్ తిరుమలరావు,డిప్యూటీ ఎంపీడీవో తోటారావు, కసింకోట మండల విద్యాశాఖ అధికారులు పీవీ సురేష్, మలసాని రమణశ్రీ, ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

**నర్సీపట్నం,మార్చి 15,ప్రభాతవార్త**




నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి పీ. దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రీసోర్స్ పర్సన్ సీహెచ్.భవాని మాట్లాడుతూ మనం ఏ స్థాయిలో స్థిరపడాలనుకుంటున్నామో అందుకు తగిన విధంగా గ్రంథాలయం కొచ్చి చదువుకోవాలని సూచించారు. ఈ దినం పిల్లలు చదివిన పుస్తకాల రచయితల కోసం దమయంతి వివరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పీ.ప్రభాకర్ ఓర్పు, సహనం, దయ, కనికరం యొక్క ప్రాముఖ్యతను కథ రూపంలో వివరించారు. విద్యార్థులందరికీ బాల్ బ్యాలెన్సింగ్ అనే ఒక చిన్న రిక్రియేషన్ ఆటను ఆడించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గన్నారు. ఈ కార్యక్రమంనకు వివిధ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గన్నారు. వేసవి సెలవుల్లో గ్రంథాలయానికి వచ్చి ఇంకా జ్ఞానాన్ని అభివృద్ధి పరచుకోవాలని కోరారు. ముఖ్యంగా మోంటిస్సోరి యాజమాన్యం వారు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి పాఠశాల పిల్లలను తీసుకొచ్చారు. మోంటిస్సోరి యాజమాన్యం వారికి గ్రంథాలయ అధికారిణి దమయంతి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

## గొకివానిపాలెంలో 4 లక్షలతో డ్రైనేజీ పనులు ప్రారంభం

**కసింకోట, మార్చి 15, ప్రభాతవార్త;**



మండలంలోని గోకువానీపాలెం గ్రామంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, రాష్ట్ర ఆల్బమ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, జనసేన నియోజకవర్గం భీమశెట్టి రామ్కి ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ నిధులతో నాలుగు లక్షల రూపాయల విలువల డ్రైనేజీ పనులు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రౌతు చిరంజీవి పాత్రుడు, గోకవాడ లోవ కృష్ణ, గోకవాడ రాజు, గోకువాడ వెంకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కరణం ఈశ్వరరావును పరామర్శించిన వైకాపా నాయకులు

**(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కరణం ఈశ్వరరావు ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కాకర వెంకట్రావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఇందేశమ్మ అమ్మవారిని దర్శించుకున్న హోం మంత్రి "అనిత"

(ఎస్ .రాయవరం, ప్రభాతవార్త)



కోటఉరట్ల మండలం, ఇందేశమ్మవాక వద్ద వెలసిన శ్రీ ఇందేశమ్మ అమ్మవారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆమె ప్రార్థించారు. అనంతరం ఇందేశమ్మవాక వద్ద ఉన్న కొండ ప్రాంతాన్ని మరియు అక్కడి రహదారి పరిస్థితిని మంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దశాబ్దాలుగా స్థానిక ప్రజలు ఎదురుచూస్తున్న ప్రధాన సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కొండను తొలిచి నూతన రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ పనులను త్వరలోనే పూర్తి చేసి భక్తులు మరియు స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని మంత్రి అనిత పేర్కొన్నారు. అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె స్పష్టం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## నూకాలమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమీక్ష!

( నక్కపల్లి ,ప్రభాతవార్త )



నక్కపల్లి గ్రామదేవత శ్రీ నూకాలమ్మ ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆదివారం సమీక్ష నిర్వహించారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ చైర్మన్ వీసం రామకృష్ణ ,కార్యదర్శి కొప్పిశెట్టి వెంకటేష్ లో ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయానికి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దేందుకు చర్చించారు. వారి తో పాటు ఉత్సవ కమిటీ సభ్యులు వీసం అచ్చిరాజు, కొల్నాటి దుర్గాప్రసాద్, అల్లాడ కొండబాబు, ముద్ద శ్రీనివాసరావు, కే. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎంవిఆర్ తీర్థయాత్ర బస్సులలో కొండుపాలెం వాసుల దైవదర్శనం

**భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు :ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలకు ప్రశంసల వెల్లువ**

**అనకాపల్లి:15( ప్రభాతవార్త)**




ప్రముఖ వ్యాపారవేత్త సంఘ సేవకుడు ఆధ్యాత్మికుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) నేతృత్వంలో ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తీర్థయాత్రల కోసం ప్రత్యేక బస్సులు నర్సింగరావు పేటలోని ఎం.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం నుండి ఆదివారం కొండుపాలెం గ్రామ భక్తులతో ఘనంగా బయలుదేరాయి. ఈ మేరకు ప్రముఖ పుణ్యక్షేత్రాలైన సింహాచలం, రుషికొండ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం అలాగే అన్నవరం మొదలగు ఆలయాల దర్శనాల చేసుకున్నారు. .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం సాగేందుకు ట్రస్ట్ తరఫున ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా, భక్తులకు తాగునీరు, టిఫిన్, భోజనం వంటి సౌకర్యాలు కల్పించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని తీర్థయాత్ర బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. భక్తులు ఆనందోత్సాహాలతో తీర్థయాత్రకు బయలుదేరారు.ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి గైపూరి రాజు తో పాటు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**:: మండల విద్యాశాఖ అధికారులు**

(రాంబిల్లి మార్చి 15 ప్రభాతవార్త)



మండలంలో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు, రాంబిల్లి, పంచదారల, దిమిలి జిల్లా పరిషత్ హై స్కూల్స్ మరియు రాంబిల్లి రవీంద్ర ప్రైవేట్ స్కూల్ కేంద్రాల వద్ద పరీక్షలు నిర్వహించనున్నట్టు మండల విద్యాశాఖ అధికారి వి. సూర్యనారాయణ తెలిపారు, ఈ పరీక్షలకు బాలురు 270 బాలికలు 262 మొత్తంగా 532 మంది విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు, పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు వారు వెల్లడించారు, మండల పరిధిలో ఉన్న అన్ని పరీక్ష కేంద్రాలను పరిశీలించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండే విధంగా సౌకర్యాలు కల్పించినట్లు అధికారులు పేర్కొన్నారు, ప్రతి పరీక్ష కేంద్రంలో తాగునీరు, కూర్చునే ఏర్పాట్లు, విద్యుత్ సదుపాయం, సౌచాలయాలు వంటి మౌలిక వసతులు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు, పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరిండెంట్లు, ఇన్విజిలేటర్లను నియమించి వారికి అవసరమైన మార్గదర్శకాలు అందించామని చెప్పారు, విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయానికి హాజరై హాల్ టికెట్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించామన్నారు, అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని అనుమతి లేని వ్యక్తులు కేంద్రాల పరిసరాలలో తిరగరాదని సంబంధిత అధికారులకు తెలిపామన్నారు, పరీక్షా నియమాలను కచ్చితంగా పాటించాలని విద్యార్థులకు విధుల్లో ఉన్న సిబ్బందికి సూచించారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యా సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలకు శంకుస్థాపన.!

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



మండలంలోని పెద్ద బోదిగల్లం వద్ద ఆదివారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా నిర్వాసితులకు నిర్మిస్తున్న కాలనీలో నిర్వాసితులు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయనతోపాటు ఎంపిటిసి ఘంటా తిరుపతిరావు, సర్పంచ్ తల్లా భార్గవ్ తదితరులు ఉన్నారు

## అక్షర ఆంధ్రా వయోజన మహిళలకు పరీక్షలు

(ఎస్ రాయవరం మార్చి 15 ప్రభాత వార్త )



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అక్షర ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆదివారం యస్. రాయవరం మండలంలో 95 పరీక్షా కేంద్రాల్లో 4097 మంది వయోజన మహిళలకు ఫైనల్ పరీక్షలు నిర్వహించారు. తెలుగు మరియు గణితం కు సంబంధించిన ప్రాథమిక అంశాలపై మహిళల్లో అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ తెలియజేశారు.మండలంలో జరిగిన పలు పరీక్షా కేంద్రాలను డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ.. వెలుగు శివప్రసాద్.. ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ కనకదుర్గ.. ఉష. ఏపీవో ఏరకయ్య. ఎంఈఓ శ్రీరామ్మూర్తి తదితరులు పరిశీలించారు.

## దుర్గమ్మ ఆలయానికి మైక్ సెట్ వితరణ

గొలుగొండ మార్చి 15 ప్రభాతవార్త



మండలంలో లింగంపేట దుర్గమ్మ ఆలయానికి కొత్త మల్లంపేట సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు 35 వేల రూపాయలు విలువైన మైక్ సెట్ ను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల దేవి ప్రసాద్, వైసిపిగ్రామ కమిటీ అధ్యక్షులు పాసింబిల్లి మంగరాజు, టిడిపి మహిళా విభాగ సీనియర్ నాయకురాలు అగ్రహారపు రత్నంలతో పాటుగా పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్య పరిష్కారానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుంది

**అనకాపల్లి మార్చి 15 :(ప్రభాత వార్త)**



ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ అండగా నిలుస్తుందని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి భీమర శెట్టి రామ్ కి అన్నారు. స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన ఆదివారం వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న భీమరశెట్టి రామ్కి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## రాంబిల్లి మండలంలో రోడ్లు అస్తవ్యస్తం

**- ప్రజలు తీవ్ర ఇబ్బందులు**

**(రాంబిల్లి మార్చి 15 ప్రభాతవార్త)**



రాంబిల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉన్నాయి, రాంబిల్లి నుంచి వెంకయ్య పాలెం మీదుగా పూడిమడక వెళ్లే ప్రధాన రహదారి, సంతపాలెం నుంచి వెల్చూరు మీదుగా పెద్ద కలవలపల్లి వెళ్లే దారి, రాంబిల్లి నుండి వాడపాలెం బీచ్ వరకు మొదలగు రహదారులన్నీ గుంతలతో నిండిపోయి రాళ్లు బయటికి రావడంతో ప్రజలు ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రోడ్లపై పచ్చికలు, గుంతలు పెరుగు పోవడంతో వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడే పరిస్థితి ఏర్పడింది, ద్విచక్ర వాహనాలు ఆటోడ్రైవర్లు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు, వర్షాకాలంలో ఈ పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాపోయారు, రోడ్ల దుస్థితి కారణంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, రోజువారి ప్రయాణాల్లో కష్టాలు పడుతున్నారు, ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు రోడ్ల మరమ్మత్తుల గురించి గ్రామస్తుల వినతి పత్రాలు అందజేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు, వెంటనే రోడ్లను మరమ్మత్తు చేసి ప్రజలకు సౌకర్యంతమైన ప్రయాణం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో మార్టూరు నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న సుందరపు బ్రదర్స్

**(అచ్యుతాపురం మార్చి 15 ప్రభాతవార్త)**





అచ్యుతాపురం మండలం మార్టూరు గ్రామంలో కొలువైయున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారిని ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ మరియు సోదరుడు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ ఆదివారం దర్శించుకున్నారు, వారు రాకతో మార్టూరు ప్రజలు ఘన స్వాగతం పలికారు, అనంతరం ఆలయ పూజారులు వేదమంత్రాల నడుమ వారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామానికి శాంతి సుభిక్షాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో జనసేన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి విద్య లక్ష్యంగా అక్షరాంధ్ర పరీక్షలు

**గొలుగొండ మార్చి 15, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రతి ఇంట్లో అక్షర జ్ఞానం కలిగిన కుటుంబం ఉండాలని ఉద్దేశంతో అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా మండలంలో పరీక్షా కేంద్రాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ఆదివారం అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా వయోజనులకు పరీక్షలను నిర్వహించారు. ఏ.ఎల్.పురం, చోద్యం, లింగంపేట, గొలుగొండతో పాటు అన్ని గ్రామ పంచాయతీల్లో డ్వాక్రా మహిళలు, ఉపాధి కూలీలు లను క్రోడీకరించి పరీక్షా కేంద్రాలకు తరలించారు. పరీక్షలు జరుగుతున్న కేంద్రాలను ఎంపిడిఓ కుల బాల శ్రీనివాసరావు, ఏపిఎం కరుణానిధి తో కలిసి పర్యవేక్షించారు. మండలంలో 100 శాతం అక్షరాస్యత లక్ష్యంగా 87 సెంటర్లలో 3512 మందికి చదువు చెప్పి తెప్పించారని అన్నారు. వీరందరికీ ఆదివారం ఈరోజు పరీక్ష రాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి వాసు, మాధవ్, వీవోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన నూకాలమ్మ బోనాలు సమర్పణ ..

**- తరలివచ్చిన వేలాదిమంది మహిళలు.!**

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





మండలం లోని వేంపాడు గ్రామంలో ఆదివారం బోనాల ఊరేగింపు కన్నుల పండువగా వేలాది మంది మహిళలు నడుమ నిర్వహించారు. కొత్త అమావాస్య పండుగలను పురస్కరించుకుని, గ్రామదేవత నూకాంబిక అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పురవీధులలో బోనాలను ఊరేగించి అమ్మవారి ఆలయానికి తీసుకువెళ్లారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి 108 బిందెలతో జలాభిషేకం చేశారు. గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**పాయకరావుపేట మార్చి 15 ప్రభాతవార్త:**

పాయకరావుపేట మండలంలో తేదీ 16 /3/2026 నుండి మండలంలో ఏడు పరీక్షా కేంద్రములలో రాయుచున్నారు కనోసా ఇంగ్లీష్ మీడియం స్కూల్, శ్రీ ప్రకాష్ విద్యా నికేతన్, శ్రీ చైతన్య స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఎస్ నరసాపురం), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( పాల్తేరు), ఏడు పాఠశాలలో సుమారు రెగ్యులర్, ప్రైవేట్ కలిపి 1503 మంది విద్యార్థులు రాయుచున్నారు. ఈ పరీక్షలు ఈనెల 30 వ తేదీ వరకు జరుగుతాయని, పరీక్షల సమయం ఉదయం 9:30 నుండి 12:45 నిమిషముల వరకు జరుగునని పాయకరావుపేట ఎంఈఓ రమేష్ బాబు తెలిపారు.

## ఇంటి పన్నులు వసూలు పై స్పెషల్ డ్రైవ్

**(ఎస్.రాయవరం మార్చి 15 ప్రభాత వార్త)**



మండలంలో ఎస్ రాయవరం తిమ్మాపురం. గుర్రాజుపేట. కొరుప్రోలు. గ్రామ పంచాయతీలలో ఇంటి పన్నులు వసూలు ప్రక్రియ పై డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.. శత శాతం ఇంటి పన్నులు వసూలు చేసే లక్ష్యంతో ప్రతీ పంచాయతీ కార్యదర్శి పనిచేయాలని ఇంటి పన్నులు వసూలు చేసే క్రమంలో ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని అయన అన్నారు.పంచాయతీలలో కనీస వసతులు కల్పన కోసం ఇంటి పన్నులు ద్వారా వసూలు అయిన ఆర్థిక వనరులు ఉపయోగపడుతుందన్నారు.వసూలు అయినమొత్తాన్ని వెంటనే పంచాయతీ ఖాతాలకు జమ చేయాలని కార్యదర్శులు సూచించారు. .ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు కర్రి శ్రీనివాస రావు. ఉపేంద్ర. సత్యనారాయణ. ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

## హరిజన పెద్ద వీధిలో చేతి పంపు బోరును బాగు చేయండి



రాజాం, మార్చి 15 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న హరిజన పెద్ద వీధిలో మంచినీటి బోరు మరమ్మతులకు గురైందని స్థానికులు వాపోతున్నారు. చేతి పంపు బోరుకు అమర్చిన విడిభాగాలు పూర్తిగా త్రుప్పు పట్టి పాడై పోయి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. అదే విధంగా మరమ్మతులకు గురైన మంచినీళ్లు చేతి పంపు బోరు నుంచి క్రిమి, కీటకాలు కూడా వస్తున్నాయని తెలిపారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మతులకు గురైన చేతి పంపు బోరును బాగు చేయవలసిందిగా స్థానికులు కోరుతున్నారు.

## కాయకల్ప రాష్ట్ర బృందం ఏరియా ఆసుపత్రి సందర్శన

సీతంపేట, మార్చి 15 ప్రభాతవార్త :



కాయకల్ప రాష్ట్ర బృందం సభ్యులైన డాక్టర్ ప్రవీణ్ డాక్టర్ సంతోష్ బృందం ఆదివారం సీతంపేట ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రి నిర్వహణ రోగులకు అందుతున్న వైద్యం ఆసుపత్రి పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ 2015 మే 15న ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల లో స్వచ్ఛత, పరిశుభ్రత, ఇన్ఫెక్షన్ నియంత్రణ రోగులకు మెరుగైన సేవలందించే ఆసుపత్రులను గుర్తించి, ప్రోత్సహించడానికి, వారికి నగదు పురస్కారాలను అందించే ప్రభుత్వ కార్యక్రమం అన్నారు. ఆసుపత్రుల వర్గీకరణ జిల్లా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఈ అవార్డుల కోసం పోటీ పడతాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆసుపత్రుల పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షించడం, పారిశుధ్య సంస్కృతిని ప్రోత్సహించడం జరుగుతుందిని దీనివల్ల ప్రభుత్వ వైద్యశాలల్లో రోగుల నమ్మకం పెరగడమే కాకుండా, ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తున్నాయని స్పష్టం చేశారు. ఆసుపత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్క్యూస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్)జిల్లా నోడల్ అధికారి. మణికంఠ. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావు, డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆముదాలవలసలో మట్టి డాన్లు... చోద్యం చూస్తున్న రెవెన్యూ సిబ్బంది



ఆమదాలవలస, మార్చి 15 (ప్రభాతవార్త)

ఆముదాలవలస పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద పరిసర ప్రాంతాలలో ఉన్న కొండలను, డి పట్టా భూములలో ఉన్న మట్టిని రాత్రనక, పగలనకా తరలించకపోతున్న అడిగే నాధుడే లేడు. నరసన్నపేట మండలం కరజాడ గ్రామానికి చెందిన ఒక మట్టి డాన్, ఆమదాలవలస 22వ వార్డుకు చెందిన వైకాపా నాయకుడు సహకారంతో ఇక్కడ మట్టి శ్రీకాకుళం రూరల్ మండలాలకు, నరసన్నపేట మండలాలకు తరలించకపోతున్న అడిగే నాథుడే లేడని పరిసర ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ డీ పట్టా భూముల నుండి గత వారం రోజులుగా రాత్రి పగలు తేడా లేకుండా లారీలలో మట్టిని దొంగతనంగా తీసుకుపోతున్న కనీసం రెవెన్యూ యంత్రాంగం కన్నెత్తి చూడటం లేదని పలువురు ప్రజల ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో 1వ వార్డు లో కొంత, ఆక్కులుపేట రెవిన్యూ లో ఉన్న చెరువులలో అక్రమంగా ఎటువంటి అనుమతులు లేకుండా తరలించకపోతున్నారు. గత ఏడాది కూడా ఈ గ్రామానికి చెందిన వ్యక్తి మట్టిని తరలించకపోయి ఆ పరిసర ప్రాంతాలలో ఉన్న ఇటుక బట్టీలకు వేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని కొల్లగొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మట్టి డాన్లు పగలు ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు, చెరువులు ఉన్నాయో తెలుసుకుని స్థానికులు సహాయంతో ఆ మట్టిని లారీలతో ఇతర ప్రాంతాలకు తరలించకపోతున్నారని ఆరోపణలు ఉన్నాయి. డీ పట్టా భూములు అంటూ అనుమతులు తీసుకోకుండానే తవ్వేస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ తెలియదంటూ వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తుంది. నిరంతరం జెసిబి లతో లారీల్లో ఎటువంటి అనుమతులు లేకుండా కొండలను, చెరువులను, తరలించకపోవడం పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. జెసిబి లతో పెద్దపెద్ద గొయ్యలు తవ్వి చెరువులు తలపించే విధంగా మట్టిని తరలించడంతో వర్షాకాలంలో ఆ గొయ్యిలలో పడి ఆవులు, గేదెలు, మేకలు మృతి చెందే ప్రమాదం ఉందని పరిసర ప్రాంతాలలో ఉన్న రైతులు,ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున గ్రావెల్ దందా సాగుతున్న అధికారులు మాత్రం ఎందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఎమ్మెల్యే రవికుమార్ అక్రమంగా గ్రావెల్, మట్టి,తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించినప్పటికీ అధికారులు మాత్రం ఎమ్మెల్యే మాటలు బేఖాతలు చేస్తూ వ్యవహరిస్తున్న తీరు చర్చనీయంగా మారింది. మరి రెవెన్యూ అధికారులు ఎవరి ఒత్తిడితో చర్యలు తీసుకోవడానికి ముందుకు రావడం లేదో వారికి తెలియాలి. లక్షలాది రూపాయలు ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నా మట్టి డాన్లు పై ప్రభుత్వ అధికారులు ఉక్కు పాదం మోపాలని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు.

## 85 కేంద్రాల్లో అక్షర ఆంధ్ర పరీక్షలు

వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త :



వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన మండలంలో 85 కేంద్రాల్లో అక్షర ఆంధ్రా పరీక్షను నిర్వహించినట్లు ఏపీఎం కె.రాము విలేకరులకు తెలిపారు. మండలంలో 85 కేంద్రాల్లో మొత్తం 4031 మంది నిరక్షరాస్యత కలిగి ఉన్న వారికి ఈ పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షల్లో వయోజనులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. ఈ పరీక్షలను ఎంపీడీవో బి.వెంకటరమణ, ఎంఈఓలు గౌరునాయుడు, ఆనందరావు, ఏపీవో జి.సత్యం నాయుడులు పర్యవేక్షించారు.

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

### -పరీక్ష రాయనున్న 610 మంది విద్యార్థులు

వీరఘట్టం, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలో ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండల కేంద్రం వీరఘట్టంలో రెండు పరీక్ష కేంద్రాలతో పాటు గంగంపేట, బిటివాడ, నీలానగరంలలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. 12 ప్రభుత్వ పాఠశాల నుండి 225 మంది బాలురు 223 మంది బాలికలు మొత్తము 448 మంది పరీక్షలు రాయనున్నారు. అలాగే ఆరు ప్రైవేటు పాఠశాల ల నుండి 82 మంది బాలురు 80 మంది బాలికలు మొత్తం 162 మంది పరీక్షలు వ్రాయనున్నారు. మండలంలో 18 ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలు నుండి 307 మంది మంది బాలురుతో పాటు 303 మంది బాలికలు మొత్తం 610 మంది విద్యార్థినీ, విద్యార్థులు టెన్త్ పరీక్షలు వ్రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు గౌరు నాయుడు, ఆనందరావులు విలేకరులకు తెలిపారు.

## 11వ వార్డులో మౌళిక వసతులు కల్పించండి



ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులో మౌళిక వసతులు కల్పించాలని వార్డు ప్రజలు కోరారు. ఈ మేరకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్‌కి కోరారు. వార్డు తెలుగుదేశం నాయకులు దుక్క జోగారావురెడ్డి ఆధ్వర్యంలో వారంతా కలిసి వినతిపత్రం అందజేశారు. వార్డు పరిధిలో రోడ్లు కాలువలు నిర్మించాలని కమ్యూనిటీ భవనం నిర్మించాలని తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.

## మాంసం దుకాణాలపై తనిఖీలు చేపట్టిన కమిషనర్ రామచంద్రరావు



రాజాం, మార్చి 15 ప్రభాతవార్త

రాజాం పట్టణంలో ఉన్న మాంసం దుకాణాలపై మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలలో మాంసం నిల్వ విధానం, తూకం యంత్రాల స్థితి, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను కమిషనర్ పరిశీలించారు. పలు దుకాణాల్లో పరిశుభ్రత లోపాలు గుర్తించిన ఆయన, వెంటనే శుభ్రత పాటించాలని దుకాణదారులకు సూచించారు. పట్టణ ప్రజలకు ఆరోగ్యకరమైన మాంసం అందించేందుకు ప్రతి దుకాణదారు తప్పనిసరిగా మున్సిపల్ నిబంధనలు పాటించాలని కమిషనర్ హెచ్చరించారు. పరిశుభ్రత లేకుండా మాంసం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ సిబ్బంది కూడా కమిషనర్ వెంట పాల్గొన్నారు.

## ఒత్తిళ్లకు లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

### పదోతరగతి విద్యార్థులకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభమవు తున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తును నిర్మించుకునే దిశగా ఉన్నత లక్ష్యాలను చేరుకునేందుకు విద్యార్థులు మరో కీలక అడుగు వేస్తున్న ఈ సమయంలో లక్ష్యంపైనే దృష్టి పెట్టి శ్రమించాలని మంత్రి సూచించారు. కష్టపడి చదివిన ప్రతిఫలం తప్పక లభిస్తుందని, ధైర్యంగా పరీక్షలకు హాజరై ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అదేవిధంగా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అధికారులను మంత్రి ఆదేశించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి సదుపాయం కల్పించడం, అవసరమైన చోట వైద్య బృందాలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి కోరారు.

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఏడి



రణస్థలం, మార్చి 15 ప్రభాతవార్త

సర్ఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహించిన ఉల్లాస అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ అధికారి ఎడి అల్లు సోమేశ్వరరావు ఆదివారం మండల కేంద్రంలో ఉన్న వెంకటేశ్వర కాలనీలో నిర్వహిస్తున్న పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా సభ్యురాలు అక్షరాస్యులుగా మార్చడమే ఈ పరీక్ష ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. నిరక్షరాస్యతను నిర్మూలించడానికి ప్రభుత్వం అనేక విధాలుగా కృషి చేస్తుందని అందులో భాగంగా ప్రతి మహిళా సంఘం సభ్యురాలు అక్షరాస్యులుగా దిద్దటమే ఉల్లాసాంధ్ర ఉద్దేశమని ఆయన వివరించారు ఆయనతో పాటు వెలుగు ఏపిఎం ఎం.మాధవిలత పాల్గొన్నారు. అనంతరం మండలంలో పలు పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ పరీక్ష కేంద్రాలను వెలుగు ఏపిఎంతో పాటు సీసీలు, వివోఏలు, ఎన్ఆర్ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నౌపడలో తాగు నీటికి ఇబ్బందులు

### -కుళాయిలకు నీరు రాక అవస్థలు



సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలో నౌపడ గ్రామ వీధులలో 3 రోజులుగా కుళాయిలకు నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు, మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు కాలనీ ప్రజలు, మహిళలు మీడియాకు సమస్య విన్నవించారు. వారు మాట్లాడుతూ 3 రోజులు నుంచి వీధి కుళాయిలకు నీళ్ల రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కనీస అవసరాల కోసం నీరు లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని మహిళలు వాపోయారు. 2, 3 నెలలకు ఒక సారి నీటి సమస్య ఎదురవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి నీరు సరఫరా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఉమాపతిని సంప్రదించగా కూర్మనాథపురం వద్ద మెయిన్ పైప్ లైన్ విరిగి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పంచాయితీ కార్యదర్శి తెలిపారు. శాశ్వత పరిష్కారం కోసం కొత్త పైపులు వేసేందుకు ఏర్పాటు చేస్తామన్నారు. నౌపడా గ్రామ కాలనీ వాసులు నీటి సమస్య పరిష్కారిస్తామని అన్నారు.

## లొద్దపుట్టిలో సామాజిక భవనం ప్రారంభం

ఇచ్ఛాపురం, మార్చి 15 ప్రభాతవార్త:



మండలం లొద్దపుట్టి గ్రామంలో ఎంపీ నిధులు రూ.5లక్షలతో సామాజిక భవనం ప్రారంభం చేసారు. శాసన సభ్యులు ప్రభుత్వ విప్ బి.అశోక్ ప్రారంభించారు. 18 నెలలో జరిగిన అభివృద్ధి పనులు సిమెంట్ రోడ్లు నిర్మాణంకు 53 లక్షలు, కల్వర్టు 1.50లక్షలతో పనులు మొత్తం రూ 59.50లక్షలతో పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి రాజు, దక్కత ఢిల్లీరావు, ఎల్.పద్మనాభం, ఎపి రాష్ట్ర ప్రభుత్వ నాటక అకాడమీ డైరెక్టర్ దక్కత కామేశ్వరరావురెడ్డి, బి.మణిచంద్రప్రకాష్ పి.బాబ్జీ, డి.శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ రౌళో, ఎస్.సహదేవ్ రెడ్డి, ఎం.సూర్యనారాయణ, పి.దుర్యోధన, పి.శిరీషా, డి.భాస్కర్, కె.గోపి ఎంపీటీసీ, డి.లోకేష్, బి.ప్రసాద్, ఎ.ఈశ్వరరావు, యు.యువరాజ్, యు.శంకరనారాయణ, సారధి, ఆర్.ధర్మారావు, బి.లోహిదాస్, ఎ.మాధవరెడ్డి, పి.చంద్రశేఖర్, పి.హేమరాజు, గణపతి, కె.కృష్ణ, కె.ఎర్రయ్య, కిరమణి, ఎస్.డిల్లీ, సారధి, పి.పరశురామ్, ఎ.రామక్రిష్ణ, పైలా హరీష్, కె.తులసయ్య, ఆర్.రామారావు, బి.గురుమూర్తి, గురునాధం,గ్రామ పెద్దలు కనిరెడ్డి ఉపేంద్ర, టి.నూకయ్య, పిట్ట జానకిరావు, పైల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాంధ్ర, ఉల్లాస్ పరీక్షకు 3158 మంది హాజరు



కోటబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త:

అక్షరాంధ్ర, ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 27 సచివాలయాల పరిధిలో అక్షరాంధ్ర, ఉల్లాస్ పరీక్షకు 3216 మందికి గాను 3158 మంది హాజరైనట్లు ఎంపీడీవో కె.ఫణీంద్ర కుమార్ ఆదివారం తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదువరకు జరిగిన ఈ పరీక్షలకు మూల్యాంకణ చేసి మార్కులను ఆన్‌లైన్ యాప్‌నుందు వెల్‌ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు నమోదు చేశారని, పరీక్షలో ఉత్తీర్ణ సాధించిన వారికి ధృవపత్రాలు అందజేయటం జరుగుతుందని ఆయన తెలిపారు .

## టెన్త్ పరీక్షలకు సర్వం సిద్ధం

### నాలుగు కేంద్రాల్లో 670 మంది విద్యార్థులకు పరీక్షలు

సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని ఎంఈఓ జలుమూరు చిన్నవాడు తెలిపారు. సోమవారం నుంచి జరగనున్న టెన్త్ పరీక్షలు మండలంలో నాలుగు కేంద్రాలలో 670మంది విద్యార్థులు ఈ ఏడాది పరీక్షలు రాస్తున్నారన్నారు. సంతబొమ్మాళి కేంద్రంలో 181మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా, బోరుభద్రలో 196మంది విద్యార్థులు, దండుగోపాలపురం కేంద్రంలో 148మంది, నౌపడలో 145మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ముందస్తుగా పరీక్ష కేంద్రాలు సందర్శించి విద్యార్థులకు కావలిసిన సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఎంఈఓ తెలిపారు.

## బహుజన పార్టీ కార్యాలయంలో కాన్సిరాం 92వ జయంతి వేడుకలు

రాజాం, మార్చి 15 ప్రభాతవార్త

బహుజన మహానేత మాన్య వర్ కాన్షీరామ్ 92వ జయంతి పురస్కరించుకొని విజయనగరం జిల్లా రాజాం పట్టణంలో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా మహానేత కాన్షీరామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షులు బొత్స బుద్ధుడు మాస్టర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చైతన్య కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి సభా అధ్యక్షత బొత్స బుద్ధుడు మాస్టర్ వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు కాన్షీరామ్ గారు బహుజన సమాజ్ పార్టీని స్థాపించి శతాబ్దాలుగా అణగారిన బహుజన సమాజాన్ని రాజకీయంగా చైతన్యపరిచి "పొలిటికల్ పవర్ ఈజ్ ద మాస్టర్ కీ" అనే నినాదంతో బహుజనులు రాజ్యాధికారం సాధించాల్సిన అవసరాన్ని తెలియజేశారని పేర్కొన్నారు. సమాజం నుంచి చదువుకుని ఉద్యోగాలు పొందిన వారు రాజ్యాంగం ఇచ్చిన అవకాశాలను గుర్తుంచుకొని "పే బ్యాక్ టు సొసైటీ" అనే సిద్ధాంతంతో తిరిగి సమాజానికి సేవ చేయాలని కాన్షీరామ్ గారు ఇచ్చిన పిలుపును గుర్తుచేశారు.నాయకులు మాట్లాడుతూ బహుజనుల ఐక్యతే దేశ రాజకీయాల్లో మార్పుకు దారి తీస్తుందని, సామాజిక న్యాయం సాధించడానికి బహుజన సమాజ్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల హక్కులు, గౌరవం, రాజకీయ భాగస్వామ్యం కోసం కాన్షీరామ్ గారు చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి చైతన్య కుమార్, పాండ్రంకి శ్రీనివాసరావు, దేబారికి రామప్పడు, గడ్డపుత్తవిటయ్య, బొత్స జానకిరావు, ఎన్. తిరుపతిరావు, పేకేటి రామారావు ముఖ్యులు ప్రసంగించారు.అలాగే ఈ కార్యక్రమంలో తీర్ణాదులు, వి.పాపారావు, వై. మురళి, డి. సుదర్శన్ రావు, కె. జయలక్ష్మి, బి. లక్ష్మి మరియు ఇతర పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




శ్రీకాకుళం వార్త



## మార్చి 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం

సంతబొమ్మాళి, మార్చి 15 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలలో 33/11 కెవి నౌపడ విద్యుత్ ఉపకేంద్రం మెయింటెనెన్స్ కారణంగా మార్చి నెల 17న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఈఈ నరసింహాకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త బ్రేకర్ కోసం బే ఎక్స్టెన్షన్ మరియు కొత్త లైన్ పనులు జరుగును. కావున ఉదయం గం.08:00 ని.నుండి మధ్యాహ్నం గం.02:00 వరకు 33/11 కెవి నౌపడ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల నౌపడ, హనుమంతు నాయుడుపేట, మూలపేట, మేఘవరం, భావనపాడు, యామలపేట, మర్రిపాడు, ఆకాశలక్కవరం, ఎం.సున్నపల్లి, ఇజ్జువరం పంచాయతీ పరిధిలో గల గ్రామాలు మరియు రొయ్యల చెరువులకు సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించగలరని అన్నారు.

## కంచమ్మతల్లి చల్లదన మహోత్సవం, సంబరాల నిర్వహణపై సమావేశం



కంచిలి, మార్చి 15 ప్రభాతవార్త

కంచిలి మరియు దత్తత గ్రామ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ కంచమ్మ తల్లి చల్లదన మహోత్సవం మరియు సంబరాల వార్షికోత్సవం జరుపుటకు ఆదివారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో కంచిలి మరియు దత్తత గ్రామాల అమ్మవారి భక్తులు గ్రామ పెద్దలు యువత పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం మే నెల చివరి మంగళవారం అనగా 26/05/2026 తేదీన పై కార్యక్రమం జరిపించుటకు నిర్ణయించడం జరిగినది. ఈ కార్యక్రమం కొరకు విచ్చేసిన భక్తులు ఉదార స్వభావంతో విరాళాలు ప్రకటించడం జరిగినది. నాలుగు కాళీకాలు, మేళాలు రెండు, గజం ముద్దలు రెండు, కంచిలి ఉన్నత పాఠశాల 2000-2001 పదవ తరగతి బ్యాచ్ వారు ప్రకటించడం జరిగినది. జగదీష్ పట్నాయక్ ఒక లక్ష రూపాయలు, కిల్లంశెట్టి మోహన్‌రావు 50వేలు, మురళీమోహన్ పట్నాయక్ 5001 రూపాయలు అదేవిధంగా అమ్మవారి భక్తులు యావన్మంది ఉదార స్వభావంతో విరాళాలు ప్రకటించి ఈ ఒక్క చల్లదన మహోత్సవాన్ని సంబర వార్షికోత్సవాన్ని దిగ్విజయంగా జరిపించుటకు సహకరించాలని కోరారు.

## జలుమూరులో 6 కేంద్రాల్లో పది పరీక్షలు



జలుమూరు, మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని 10వ తరగతి పరీక్షలు 16వ తేదీ నుండి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు జరుగుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బమ్మిడి మాధవరావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల నుండి 462 మంది, ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలల నుండి 246 మంది మొత్తం 708 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్ శ్రీముఖలింగం, జడ్పీహెచ్ఎస్ తిమడాం, జడ్పీహెచ్ఎస్ చల్లవానిపేట, ఏపీ మోడల్ స్కూల్ కరవంజి, విజ్ఞాన దుర్గ హై స్కూల్ చల్లవానిపేట, అరుణోదయ హైస్కూల్ చల్లవానిపేట కేంద్రాలలో 10వ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అన్ని సదుపాయాలు కల్పించినట్లు, ప్రధానంగా విద్యార్థులు కూర్చుని పరీక్షలు రాయడానికి అందరికీ బెంచీలతో సహా సదుపాయాలు కల్పించారు.

## సీనియర్ కళాకారుడు కణితి బాలయ్య కన్నుమూత



పాతపట్నం, మార్చి 15 ప్రభాతవార్త:

ప్రముఖ సీనియర్ కళాకారులు పాతపట్నం మండలం రౌతులక్ష్మీపురం వాస్తవ్యులు కణితి బాలయ్య మరణం పట్ల కళాకారుల లోకంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన మృతి కళారంగానికి తీరని లోటని స్వర్గీయ డి వి సుబ్బారావు కళాకారుల సంక్షేమ సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు అరటికట్ల హరిబాబు, కార్యదర్శి పెద్దింటి మోహన్ దాస్ మాట్లాడుతూ బాలయ్య తన జీవితాన్ని కళాసేవకే అంకితం చేశారని, ఆయన మరణం స్థానిక కళాకారులకు వెలితిని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సంతాప కార్యక్రమంలో కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మెట్ట ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆర్ కృష్ణస్వామి, కోశాధికారి దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శి షణ్ముఖరావు, కార్యవర్గ సభ్యులు పాల్గొని బాలయ్యతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## జీసీ క్లబ్ నూతన భవనం ప్రారంభించిన ఎమ్మెల్యేలు కోండ్రు మురళీమోహన్, బేబీ నాయన

### స్ఫూర్తిని నింపేలా జి సీ క్లబ్ ద్వారా పేదలకు సేవ కార్యక్రమాలు చేయండి : ఎమ్మెల్యే కోండ్రు

రాజాం, మార్చి 15 ప్రభాతవార్త



రాజాం మెయిన్ రోడ్డులో గల జార్జి కార్నేషన్ క్లబ్ నూతన భవనంను మాజీ మంత్రి తెలుగు దేశం పార్టీ రాజాం నియోజకవర్గం శాసన సభ్యులు కోండ్రు మురళీమోహన్, బొబ్బిలి నియోజకవర్గం శాసన సభ్యులు ఆర్.వి.ఎస్. కె.కె.రంగారావు (బేబీ నాయన) కలిసి ప్రారంభించారు. జీసీ క్లబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విద్యార్థి నృత్య ప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది. నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ఎమ్మెల్యేలు బహుమతులు ప్రధానం చేసి,వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మాట్లాడుతూ జి సీ క్లబ్ ద్వారా పేదలకు, యువతకు సేవలు మరింత విస్తృతం చేసి, అందరికీ స్ఫూర్తిని నింపేలా ఉండాలన్నారు. బాగా పేద కుటుంబాలు విదేశాల్లో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. అలాంటి వారికి జి సీ క్లబ్‌లో మెంబర్ షిప్ ఇచ్చినట్లయితే, దీనిద్వారా సేవలు మరింత విస్తృతం చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే గుళ్ళ సీతారంపురం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని ఎమ్మెల్యే కోండ్రు సభా ముఖంగా తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేలను దుశ్శాలువతో ఘనంగా సత్కరించి మొమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో ఎమ్మెల్యే బేబీనాయన మాట్లాడుతూ గుళ్ళసీతా రంపురం ఆలయ అభివృద్ధికి కోండ్రు మురళీమోహన్ మేము కలిసి చర్చించి ఆలయం అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. అలాగే ఆలయం ఆదాయం పెంచేందుకు పురాతన శ్రీ సీతారాముల స్వామి వారి ఆలయాన్ని టూరిజం స్పాట్‌గా చేస్తే ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖ మంత్రిని, సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ త్వరలో కలిసి దేవాలయం అభివృద్ధి కోసం వివరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీసీ క్లబ్ అధ్యక్షులు చెలికాని బదిరీబాబు, కార్యదర్శి గురవాణ నారాయణ రావు, పి.శ్రీనివాసరావు, సోమశేఖర్, గంగారావు తదితరులు కూటమి నాయకులు సుమల వెంకట మన్మధరావు, గట్టి భాను, పిన్నింటి మోహనరావు, దుప్పలపూడి శ్రీను, వల్లూరి గణేష్, మహేష్, లచ్చుభుక్త కృష్ణమూర్తి, ముగడ శ్రీనివాసరావు, జగన్ మోహన్ రావు,పి సత్యం నాయుడు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

రాజాం, మార్చి 15 ప్రభాతవార్త :




రాజాం మండల పరిధిలో ఉన్న భగవాన్ శ్రీ సత్య సాయి సత్యం మందిరం వద్ద ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయి సేవ సమితి సత్యం మందిరం వారి ఆధ్వర్యంలో మరియు శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం వారి సహకారంతో జరిగిన ఈ శిబిరంలో కంటి రోగులు పాల్గొన్నారు. శంకర్ ఫౌండేషన్ అప్తామాలజిస్ట్ వివేక్ 80 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించగా 35 మందికి కేటరాక్ట్ సర్జరీకి ఎంపిక చేశారు. ఇంకా 2 కంటి పొరకి, 1 కంటి నరాలకి, 1 కంటి నల్ల గుడ్డు, 2 చిన్న పిల్లల్లో ఇబ్బందులకి రిఫర్ చెయ్యడం జరిగింది. అంతే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మందిరం కన్వినర్ బసవ రాజు, కొత్త సాయి ప్రశాంత్ కుమార్, రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్, పెంకి చైతన్య కుమార్ ఇంకా ఆసుపత్రి వైద్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారికి ముఖ్యంగా పేదలకు వైద్య సేవలు చేరువ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సర్జరీకి ఎంపికైన వారందరికీ శంకర్ కంటి ఆసుపత్రి, విశాఖపట్నం బస్ ద్వారా తీసుకొనివెళ్లి, ఆపరేషన్ చేసి మళ్లీ వారిని బస్‌లో తిరిగి తీసుకొని రాబడును. ఈ కార్యక్రమంలో క్యాంప్ మేనేజర్ సాయి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక శ్రమతో సంపూర్ణ ఆరోగ్యం.. వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు పలి రెడ్డి..



చీపురుపల్లి మార్చి 15 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ శారీరిక శ్రమతోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించగలరని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు పల్లి రెడ్డి శ్రీనివాస నాయుడు సూచించారు. చీపురుపల్లి పట్టణంలో ఆదివారం నాడు అపోలా మెడికల్ షాప్ మేడ పైన నూతనంగా అత్యాధునిక పరికరములుతో రెపక్స్ట్రీమ్ జిమ్మును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి జీవితంలో ఫిట్ నెస్ ఎంతో ముఖ్యమైనదని చీపురుపల్లి పట్టణంలో అన్ని వసతులు ఉన్న సరిఅయిన జిమ్ లేక యువత,ఎదురు చూస్తున్న వేల ఈరోజు మంచి ఏక్విప్మెంట్ తో అదునాతన సౌకర్యంతో జిమ్ కోచ్ ప్రసాద్ కొత్త జిమ్ ని చీపురుపల్లి ప్రజలకు యువతకు పరిచయం చేయడం చాలా ఆనందం ఉంది అన్నారు, ప్రసాద్ మంచి ట్రైనింగ్ లో ఎంతోమంది క్రీడాకారులను ప్రపంచ స్థాయి లో ఇప్పటికే పరిచయం చేశారు అన్నారు.శారీరక దృఢత్వం చెందడం వలన చురుకుగా ఉండటానికి మరియు ఆరోగ్యకరమైన శరీర బరువును నిర్వహించడానికి సహాయపడుతుంది అని కండరాల బలం,మరియు ఓర్పును మెరుగుపరుస్తుంది అన్నారు అదేవిధంగా మానసిక ఒత్తిడిని తొలగించడానికి క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం ద్వారా ఒత్తిడి, ఆందోళన నిరాశను తగ్గిస్తుంది అని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభాత్ కుమార్, యస్. వి. జి. శ్రీను, డోలా నాగరాజు, దన్నాన సత్యం, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఘనంగా భూమి పూజ

నెల్లిమర్ల, మార్చి 15, ప్రభాతవార్త



నగర పంచాయతీలోని 15వ వార్డులో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి శంకు స్థాపన కార్యక్రమం జనసేన పార్టీ ఉమ్మడి విజయ నగరం పార్లమెంటరీ ఇంచార్జ్, నెల్లిమర్ల నియోజకవర్గ శాసన సభ్యురాలు లోకం నాగ మాధవి సౌజన్యంతో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సీనియర్ లీడర్ గంటా సత్య నారాయణ, నగర పంచాయతీ సీనియర్ లీడర్ బంగారు శంకర రావు, నగర పంచాయతీ అన్నా క్యాంటీన్ పర్యవేక్షక కమిటీ సభ్యుడు సురకాశి కృష్ణమోహన్, బంగారు భాను, 15 అవార్డు జనసేన నాయకులు, జనసేన వీర మహిళలు, ఎస్సీ కాలనీ కుల పెద్దలు సాకేటి రాము, సాకేటి చంటి, సాకేత్ కాశి, నక్కన లక్షణ, తెలుగు సింహాచలం, తెలుగు అప్పారావు, పలికిల రామారావు, తదితరులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం.. డిడి ఓ హేమ సుందర్



చీపురుపల్లి మార్చి 15 ప్రభాతవార్త

ప్రతి ఒక్క మహిళ అక్షరాస్యత పరిజ్ఞానాన్ని పెంపొం దించుకోవడం ద్వారా సామాజిక అభివృద్ధి సాధ్యపడు తుందని చీపురుపల్లి డిడిఓ కే హేమ సుందర్ అన్నారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలం చిన్న నడిపల్లి గ్రామంలో జరుగుతున్న అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక పొదుపు సంఘాలలో సభ్యులుగా ఉంటున్న ప్రతి ఒక మహిళ అక్షరాస్యులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పిలుపుమేరకు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల్లో భారీ స్థాయిలో మహిళలు పాల్గొనడం హర్షనియమన్నారు. ఇంటికి దీపం ఇల్లాలు అనే నానుడికి దీటుగా ప్రతి ఒక్క మహిళ అక్షరాసులు కావడం ద్వారా కుటుంబం మొత్తం అక్షరాశు లుగా పెంపొందదానికి అవకాశం ఉందన్నారు. చదువు మనకెందుకులే అనుకునే మూఢనమ్మకాలను విడనాడి ప్రతి ఒక మహిళ అక్షరాసులు కావాలని ఆయన కోరారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని జరిగిన పలు అక్షరాంధ్ర పరీక్ష కేంద్రాలను స్థానిక ఎంపీడీవో ఐ సురేష్, విద్యాశాఖ అధికారులు బూసి నాయుడు, విజయ్ కుమార్ చీపురుపల్లి మండల సమాఖ్య అధికారి అప్పలనాయుడు తదితర శాఖల అధికారులు పాల్గొని పరీక్షల నిర్వహణను పరిశీలించారు.

## గ్రీవెన్స్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : డి డి ఓ హేమ సుందర్

చీపురుపల్లి మార్చి 15 ప్రభాతవార్త

విజయనగరం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్ నుండి వస్తున్న ఫిర్యాదులను తక్షణమే మండల స్థాయి అధికారులు పరిష్కారాలు చూపాలని చీపురుపల్లి డిడిఓ కే హేమ సుందర్ అధికారులకు సూచించారు. ఆదివారం నాడు చీపురుపల్లి మండలంలోని పలు గ్రామాలను పర్యటించి గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులు మేరకు సంబంధిత ఫిర్యాదు దారులతో ఆయన మాట్లాడారు. అసంతృప్తిగా ఉన్న గ్రీవెన్స్ లను పిర్యాదుదారులతో మాట్లాడి, వెరిఫై చేయడం జరిగింది.ఎందుకు అసంతృప్తి గా ఉన్నారు, ఇంకా ఎంతవరకు పని కావాల్సి ఉంది అని అడిగి ఆయన తెలుసుకున్నారు. మండలం లో పలు గ్రామాలనుండి వస్తున్న గ్రీవెన్స్ (పిర్యాదులను) లను వెంటనే పరిష్కరించాలి అని ఆయన సూచించారు. డిపార్ట్మెంట్ లు వారిగా, రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖలకు వస్తున్న పిర్యాదులను పరిష్కరించి, ప్రజలలో సంతృప్తి స్థాయిలను పెంచాలని ఆయన సూచించారు. ప్రధానంగా వచ్చిన గ్రీవెన్స్ లు పరిష్కారం కాక, ఒకవేళ పరిష్కారం అయినా పూర్తి స్థాయిలో పరిష్కారం కాకపోవడం వలన అసంతృప్తి పెరుగుతుందన్నారు. తద్వారా మండల, జిల్లా ర్యాంకులు పడిపోతున్నాయి అని ఆయన అధికారులకు వివరించారు. దీని కారణంగా ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆయన కోరారు

## భక్తి మార్గం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుంది..

### శ్రీ ప్రజ్ఞానంద స్వామి సరస్వతీ..

శృంగవరపుకోట,మార్చి15,ప్రభాతవార్త



భక్తి మార్గం ద్వారా ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి పరమపూజ్య శ్రీ ప్రజ్ఞానంద సరస్వతీ(బాల స్వామీజీ)తెలిపారు. ఆదివారం ఎస్.కోటలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం స్వామిజీ మాట్లాడుతూ సమాజంలో ధర్మబద్ధమైన మార్గంలో నడవాలని అప్పుడే మన జీవితం సార్ధకమవుతుందని తెలిపారు.మన జీవన కర్తవ్యంలో ఎన్ని ఒడుదుడుకులు ఉన్నా ఎప్పుడూ సత్యం మరువరాదని ఆయన తెలిపారు.మరోక ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు వాసవీ మాత ఆశీస్సులు ఎప్పుడూ కలిగి ఉండాలని తెలిపారు. అమ్మవారి ఆలయం త్వరగతిన పూర్తి కావాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే కోళ్ల స్వామిజీ ఆశీస్సులు పొందారు.వాసవీ మాత ఆలయ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణలతో అత్యంత వైభోవంగా జరిగింది.ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, ప్రముఖులు,భక్తులు పాల్గొన్నారు.

## యువత పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలి :మంత్రి కొండపల్లి శ్రీనివాస్

### గ్రూప్ 2 విజేతలకు ఘనంగా సత్కారం

విజయనగరం, మార్చి 15, ప్రభాతవార్త

యువత పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి విజయనగరం ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు పెంచాలని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. విజయనగరంలోని ఆర్ఎస్ ఇన్స్టిట్యూట్ లో శిక్షణ పొంది ఇటీవల గ్రూప్ వన్ ఉద్యోగం సాధించిన ఒక వ్యక్తికి, గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించిన 66 మందికి ఆ సంస్థ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కొండపల్లి, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు చేతుల మీదుగా ఆదివారం ఘనంగా సత్కరించారు. స్థానిక గురజాడ కేంద్ర గ్రంథాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత ఉద్యోగాలు సాధనపై దృష్టి సారించాలని అన్నారు. రెడ్డి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సంస్థలో శిక్షణ పొందిన యువకులు అత్యధిక సంఖ్యలో గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించడం గొప్ప విషయమని అన్నారు. ఈ విజయాలను మిగిలిన యువకులు స్ఫూర్తిగా తీసుకోవాలని, జీవితంలో గౌరవ స్థానం పొందేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోత్ బంగార్రాజు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, టిడిపి సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తరం నియోజకవర్గం సువ్వాడ రవి శేఖర్, పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర కార్యదర్శి గేదెల రాజారావు, ఎయిమ్ విద్యాసంస్థల అధినేత కడగల ఆనంద్ కుమార్, పూసపాటి రేఖ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొయిద, హనుమంతరావు, ప్రముఖ వ్యాఖ్యాత, ప్రధానోపాధ్యాయుడు వెలమల శ్రీనివాసరావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు పిఠాపురం బాలకృష్ణ, ఆర్ఎస్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ రెడ్డి శ్రీనివాసరావు, శ్రీనివాస్ తల్లిదండ్రులు, గజపతినగరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, ఫ్యాకల్టీ సభ్యులు, గ్రూప్ 2 విజేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తూతూ మంత్రంగా ఉల్లాస్ పరీక్షలు

దత్తిరాజేరు మార్చి 15 ప్రభాతవార్త

మండలంలోని ఉల్లాస్ అక్షరాంధ్ర పరీక్షలు తూతూ మంత్రంగా జరిగాయి జిల్లా కలెక్టర్ మరియు వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో నిరక్షరాస్యులు చేత పరీక్షలు రాయించారు వందకు 100 శాతం మంది పరీక్షల్లో పాస్ అయినట్లు అధికారులు ప్రకటిస్తున్నారు పరీక్షా కేంద్రాల్లో చదువుకున్న విద్యార్థులతో పరీక్షలు రాయించి నిరక్షరాస్యులు పరీక్షలు రాసినట్లు సృష్టించి విద్యను మనకు మనమే మోసం చేసుకుంటు న్నామని నిరక్షరాస్యులకు చదువు చెప్పమని పంచాయతీకి పది మంది చొప్పున విద్యా వాలంటరీ నియమిం చారు నిరక్షరాశులకి వాలంటరీ చెప్పడం లేదని గ్రామాల్లో గుసగుసలు ఆడుకుంటున్నారు. చదువుకోవాలని ఆలోచన కూడా నిరక్షరాస్యలకు లేదు కానీ ప్రతి సంవత్సరం పరీక్షలు మాత్రం నిరక్షరాస్యులనీ అక్షరాస్యులు తయారు చేస్తున్నామని అధికారు గొప్పలు చెప్పడం జరుగుతుంది అన్నారు. అధికారులకు ప్రోత్సానందించి జిల్లాకు మంచి పేరు తేవాలని ఆశయంతో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ప్రతి మహిళ ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వ పథకాలు తెలుసుకోవడానికియ మీ కుటుంబం కోసమైనా విద్య నేర్చుకోవాలన్నారు ఉల్లాసంగా ఉత్సాహంగా చదువుకోవాలన్నారు కోమటిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జరిగిన ఉల్లాస్ పరీక్షా కేంద్రాన్ని వయోజన విద్యాశాఖ సూపర్వైజర్ జయరాం పరీక్షా కేంద్రాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు

## భారత్ గ్యాస్ ఏజెన్సీ అక్రమాలపై కలెక్టర్ కు కంప్లైంట్ : రేగు

సాలూరు మార్చి 14 ప్రభాతవార్త :



సాలూరు మండలం మరిపల్లి గ్రామ సమీపంలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం చేస్తున్న పలు అక్రమాలపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసామని జనసేన నాయకుడు,అడ్వకేట్ మహేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఆయన తెలియజేసిన వివరాలు ప్రకారం సామాన్య ప్రజలు ఇంటి అవసరాలకు వాడవలసిన (డొమెస్టిక్ )గ్యాస్ సిలిండర్ ను కమర్షియల్ విభాగానికి మళ్ళించి టౌన్ లో అక్రమంగా హోటల్స్ ఇంకా రెస్టారెంట్స్ అలాగే దాబాలకు బ్లాక్లో సప్లై చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా పట్టణానికి చెందిన ఉప్పల.సాయిలలిత మరిపిల్లి గ్రామంలో నివాసం ఉన్నట్టుగా ఇంటి నెంబర్లు ఇంకా ఆధార్ కార్డు సృష్టించి భారత్ గ్యాస్ ఏజెన్సీ లైసెన్సు తీసుకుని ఆఫీసర్స్ ను మోసం చేశారని క్లారిటీ ఇచ్చారు.అలాగే పార్వతీపురం జిల్లాలో ఉన్న భారత్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ ను సస్పెండ్ చేయడంతో అక్కడ కూడా వీరికే ఇంచార్జ్ ఇచ్చారని తెలిపారు. దీంతో భారత్ గ్యాస్ ను పక్కత్రోవ పట్టించి అక్రమంగా ఆటోలలో హోటల్స్ కు దాబాలకు డోర్ డెలివరీ ఇచ్చి లక్షల్లో ఆర్జిస్తున్నారని విమర్శించారు. అందువలన ఈ ఏజెన్సీ పై అధికారులు క్రిమినల్ కేసు పెట్టి లైసెన్స్ రద్దు చేయాలని అర్హులకు అప్పచెప్పాలని రేగు మహేష్ స్పష్టం చేసారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

లక్క వరపు కోట మార్చి 15 ప్రభాతవార్త



మండలంలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల్లో పదవ తరగతి చదువు తున్న విద్యార్థులకు సోమవారం నుంచి పబ్లిక్ పరీక్షలు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది అని రాష్ట్రము మొత్తం లో ఈ పరీక్షలు సోమవారం నుంచి అన్ని ఎంపిక చేసిన పరిక్షా కేంద్రాలలో ప్రారంభం కానున్నాయి అని ఎల్ కోట మండల విద్యాశాఖ అధికారి సి ఎచ్ కుర్మారావు తెలిపారు ఎల్ కోట మండలం కి సంబందించి మండల కేంద్రం లోని జడ్పీ హై స్కూల్ అలాగే మోడల్ స్కూల్ రెండు కేంద్రాలలో మొత్తం 421 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు అని దీనికీ సంబందించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని ఎగ్జామ్స్ లో పాల్గొనే ఇన్విజిలేటర్స్ ఇప్పటికే రిపోర్ట్ చేసినట్లు అయన తెలిపారు పరీక్షలు ప్రశాంతం గా నిర్వహించేందుకు అందరు సహకరించాలి అని ఎవరూ పరీక్షా కేంద్రాల వద్ద కి చేరి ఇబ్బంది పెట్టవద్దు అని 104 సెక్షన్ అమలు లో వున్నందున కేంద్రం దగ్గర లో ఎవరు ఉండ కూడదు అని సూచించారు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్ష ఉంటుంది అని అయన పేర్కొన్నారు.

## టీడీపీలో చేరిన 60 కుటుంబాలు

### - కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండపల్లి



విజయనగరం, మార్చి 15 (ప్రభాతవార్త ప్రతినిధి)

కూటమి పాలనతోనే రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు వస్తుందని ప్రజలు విశ్వాసంతో ఉన్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజపతినగరం నియోజకవర్గం బొండపల్లి మండలలోని జీపీ అగ్రహారం గ్రామానికి చెందిన 60 కుటుంబాలు వైసీపీని వీడి మంత్రి సమక్షంలో తెలుగుదేశంలో చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పిన మంత్రి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బొండపల్లి మండలంలో అన్ని గ్రామాల్లోనూ తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు మనకు అక్కర్లేదని.. గ్రామాల అభివృద్ధే మన లక్ష్యం అని.. గ్రామం అంటే కుటుంబంగానే చూడాలన్నారు. అలాగే మనతో కలిసి వచ్చే వారిని మనం ఎంతో గౌరవించుకుందామని పార్టీలో చేరిన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాపాక అచ్చెన్నాయుడు, ఏఎంసీ ఛైర్మన్ గోపాలరాజు, వైస్ ఛైర్మన్ కోరాడ కృష్ణ, క్లస్టర్ ఇన్చార్జ్లు, యూనిట్ ఇన్చార్జ్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 16 నుండి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కురుపాం మార్చి14ప్రభాతవార్త.



జాతీయ పశువ్యాధి నియంత్రన పథకం, ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి ఏప్రిల్ 29 తేదీ వరకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు మండల పశువైద్యులు డా శైలజ తెలిపారు, పశుపోషకులు గాలికుంటు వ్యాధి వల్ల ఆర్ధికంగా నష్టం వస్తుంది అని పశువులకు వ్యాధి ముదిరిన యెడల ప్రాణనష్టం కూడా ఉంటుందని, నోటిలో లాలజాలం రావడం, పుండ్లు,కాలి గిట్టల దగ్గర పుండ్లు ఉండటం, సరిగ్గా నడవలేకపోవడం వంటి సమస్యలు వస్తాయని,ఈ వ్యాధి ఆవులు, గేదెలు, ఎద్దులు, మేకలు, గొర్రెలలో ఎక్కువగా కనిపించే భయంకరమైన అంటువ్యాధి అని తెలిపారు. ఈ వ్యాధి సోకిన పశువులు పాల దిగుబడి తగ్గి పోతుంది కావున రైతులు 3నెలల వయసు పైబడిన పశువులకు గాలికుంటు టీకాలు వేయించుకోకోవాలని ఆమె సూచించారు .ప్రతీ గ్రామానికి వచ్చి పశుసంవర్ధక శాఖ సిబ్బంది టీకాలు వేయడం జరుగుతుంది, పశుపోషకులు ఈ అవకాశని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## రహదారిపైకి ఏనుగులు

### -గిజబ సమీపంలో ఆర్ అండ్ బి రహదారిపైకి వచ్చిన కరిరాజులు - నిలిచిన వాహనాల రాక పోకలు - భయాందోళనలు వ్యక్తం చేస్తున్న వాహన చోదకులు

గరుగుబిల్లి, మార్చి 15, ప్రభాతవార్త



పార్వతీపురం గుమ్మలక్ష్మీపురం ప్రధాన రహదారి పరిధిలోని మండలంలోని గిజబ సమీపంలోని ఆర్ అండ్ బి ప్రధాన రహదారి పైకి ఆదివారం ఏనుగులు రాపడంతో కొంత సమయం వాహనాలు రాక పోకలు నిలిచిపోయాయి. గడిచిన వారం రోజుల నుంచి మం డల పరిధిలోని నందివానివలస, తోటపల్లి, పరిసరాల్లో సంచరించిన ఏనుగులు గుంపు ఆదివారం తోటపల్లి, నంది వానివలస మీదుగా గిజబ ప్రధాన రహదారిపైకి రావడంతో పార్వతీ పురం వైపు నుంచి అదేవిధంగా గుమ్మలక్ష్మీపురం, జి.ఎం. వలస తది తర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. కొంత సమయం రహదారిపై హల్ చల్ చేసిన కరిరాజులు గిజబ గ్రామ సమీపంలోని తోటపల్లి ప్రాజెక్టు ముంపు ప్రాంతంలోకి తరలి వెళ్లాయి. పార్వతీపురం గుమ్మ లక్ష్మీపురం ప్రధాన రహదారిపైకి ఏనుగులు గుంపు రావడంతో వాహన చోదకులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. గిజబ గ్రామ సమీపంలో ఏనుగులు గుంపు సంచరిస్తుండడంతో పరిసర గ్రామాల ప్రజలు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందోళనలు వ్యక్తం చేస్తు న్నారు. అదేవిధముగా ప్రస్తుతం పంట పొలాల్లో ఉన్న పంటలను పాడు చేస్తుం డడంతో నష్టాలకు గురవుతు న్నామని రైతులు అంటున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలిం చేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## రహదారి పనులు పరిశీలించిన జేఈ గౌరీశంకరరావు

గరుగుబిల్లి, మార్చి 15, ప్రభాతవార్త



పార్వతీపురం పెదగుడబ ఆర్అండ్బి రహదారి జంక్షన్ నుంచి సన్యాసిరాజుపేట గ్రామం వరకు ప్రస్తుతం చేపడుతున్న తారురోడ్డు నిర్మాణం పనులు దాదాపు పూర్తయ్యాయి. ఈమేరకు తారు రోడ్డు నిర్మాణం పనులను శనివారం మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు పరిశీలించారు. అనంతరం మండల ఇంజ నీరింగ్ అధికారి గౌరీశంకర్రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఆర్ అండ్ బి రహదారి జంక్షన్ నుంచి సన్యాసి రాజుపేట గ్రామం వరకు దాదాపు కోటి పది లక్షల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రస్తుతం తారు రోడ్డు నిర్మాణం పనులను ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా మిగిలిన గ్రామాల పరిధిలో తారు రోడ్డు నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అవసర మైన చర్యలు చేపడుతున్నామని మండల ఇంజనీరింగ్ అధికారి గోపి గౌరీశంకర్రావు పేర్కొన్నారు. ఈపరిశీ లనలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత దుర్గారావు మృతి



నెల్లిమర్ల మార్చి 15 ప్రభాతవార్త

నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, నాటక రంగ కళాకారుడు తుమ్ము దుర్గారావు (74) శనివారం రాత్రి మృతి చెందారు.ఆయన గత కొంతకాలంగా వృద్ధాప్య, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఆయన క్రియాశీలక కార్యకర్తగా నాయకుడిగా వ్యవహరించారు. 1994-99 ఎమ్మెల్యేగా వ్యవహరించిన పొట్నూరు సూర్యనారాయణకు అత్యంత సన్నితుడుగా మెలుగుతూ జరజాపు పేట గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరుకు కృషి చేశారు. జరజాపు పేటలో పార్టీ పటిష్టతకు కృషి చేశారు. దుర్గారావుకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. దుర్గారావు మృతి పట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీ సీనియర్ నాయకుడు బొలే కృష్ణమూర్తి దుర్గారావు పార్థివ దేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు. టిడిపి నాయకులు సువ్వాడ రవి శేఖర్, కడగల ఆనంద్ కుమార్, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, వివిధ పార్టీలకు చెందిన గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, అవనాపు సత్యనారాయణ, కాళ్ల సత్యవతి, కింతాడ కళావతి, కాళ్ల రాజశేఖర్, ఎం.ఎం.నాయుడు, బోలె కృష్ణమూర్తి,అవనాపు మురళీకృష్ణ, తుమ్ము వెంకటరమణ, నల్లి బంగారు చంద్రశేఖర్, నల్లి శ్రీను, మద్దిల వాసు, తుమ్ము నారాయణమూర్తి, మద్దిల సూరిబాబు, సుంకర ముత్యాల నాయుడు, కిల్లంపల్లి రామారావు తదితరులు నివాళులు అర్పించారు. గ్రామంలో అశ్రునయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## నీలకంఠాపురంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



కురుపాం, మార్చి14ప్రభాతవార్త.

క్రికెట్ టోర్నమెంట్ను ను నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో సి ఐ హరి ప్రారంభించారు. ఆదివారం మండలం నీలకంఠాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల మనసు భద్ర గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ను ఎస్సై నీలకంఠ రావు ఆధ్వర్యంలో సి ఐ. బి .హరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీరక ఆరోగ్యానికి దోహదశీ చేస్తాయని ఆయన తెలిపారు. పోలీసులు తరపున క్రికెట్ బ్యాట్ వికెట్లు నిర్వహణకులకు అందజేశారు.

## మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్.జగదీశ్వరి

కురుపాం మార్చి14ప్రభాతవార్త



రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జన్మదినం సందర్భంగా సాలూరు లో వారి స్వగృహమందు ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గిరిజన సంక్షేమం, మహిళా, శిశు అభివృద్ధి కోసం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. మంత్రి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ వలసలో ఏఎంసి సహకారంతోపశువైద్య శిబిరం.

## సాలూరు ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ వెల్లడి

పాచిపెంట మార్చి 15 ప్రభాతవార్త



పాచిపెంట మండలం కర్రీవలస గ్రామపంచాయతీ మదురై గ్రామమైన అమ్మ వలస గిరిజన గ్రామంలో సోమవారం ఉదయం 10 గంటలకు సాలు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభిస్తారని ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ తెలిపారు. రైతులందరూ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో పలువురు గిరిజన రైతులకు ఐటిడిఏ సహకారంతో పాడి పశువులు స్త్రీ శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి చేతుల మీదగాపాడిపశువులను పంపిణీ చేస్తారని లేక దూడల ప్రదర్శన చేయనున్నట్లుఎంపిడీవో బీవిజే పాత్రో తెలిపారు.

## దాడుల్లో 13 సిలిండర్లు స్వాధీనం..ఐదు 6ఏ కేసులు నమోదు

నెల్లిమర్ల, మార్చ్ 15 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండల పరిధిలో పౌర సరఫరాల శాఖాధికారులు ఆదివారం చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘిస్తున్న పలువురు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచిన, అక్రమంగా వినియోగిస్తున్న ప్రాంతాలపై జరిపిన దాడుల్లో మొత్తం 13 గ్యాస్ గృహావసర సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా, జాయింట్ కలెక్టర్ ఎస్ సేధు మాధవన్ ఆదేశాల మేరకు, ఈ దాడులు నిర్వహించారు. అక్రమంగా సిలిండర్లను నిల్వ ఉంచినందుకు, గృహ అవసరాలకు వాడే సిలిండర్లను వాణిజ్య అవసరాలకు మళ్లించినందుకు సంబంధించి ఐదుగురిపై 6 ఎ కేసులు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల అక్రమ రవాణా లేదా నిల్వ చేసినా, గృహ అవసరాల సిలిండర్లను హోటళ్లు, ఇతర వాణిజ్య సంస్థలకు తరలించినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా డీఎస్ఓ మురళీనాథ్ హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.



## రైతులు గాలికుంటు వ్యాధి నివారణకు సహకరించాలి

### పశు వైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, మార్చి 15, ప్రభాతవార్త

గాలికుంటు వ్యాధి నివారణకు రైతులంతా సహకరిం చాలని మండల పశు వైద్యాధికారిణి కోరాడ గాయత్రి కోరారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకము కింద నేటి(16) నుండి ఏప్రిల్ 14వ తేదీ వరకు గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమము నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. సోమవారం నుండి రోజుకి రెండు గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ వారు రెండు బృందాలు గా ఈ టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మామిడి కి పొగ మంచు ముప్పు

### నేలరాలుతున్న మామిడి పిందెలు -రైతన్న మోములో చోటుచేసుకున్న దిగాలు

గరివిడి మార్చి,15 ప్రభాత వార్త



మామిడి పంట దిగుబడి పై ఆశలు పెంచుకున్న రైతన్న కు పొగ మంచు ముప్పు తో నిరాశ ఎదురైంది. ఈ ఏడాది మామిడి దిగుబడి ఆశాజనకంగా ఉండటంతో రైతు మోముల్లో ఆనందం చోటుచేసు కుంది. అయితే గత కొద్దిరోజులుగా మామిడికి పొగ మంచు ముప్పు ఉత్పన్నమయ్యింది. దీంతో మామిడి పిందెలు నేలరాలుతున్నాయి. కళ్లెదుటే చేతికందాల్సిన పంట నేల పాలవు తుండటంతో రైతు కళ్లల్లో కన్నీళ్లు ఒలికే పరిస్థితి ఏర్పడింది. మామిడి దిగుబడి పై ఆశలు పెంచుకున్న అన్నదాతల్లో నిరాశ చోటుచేసుకుంది. మామిడి పంట పై ప్రకృతి కన్నెర్ర తో రైతు బతుకు లో ఆందోళన చోటుచేసుకుంటుంది. వారి మోముల్లో తొణికిస లాడాల్సిన ఆనందం పొగ మంచు దెబ్బతో కలవరపెట్టే పరిస్థితి ఉత్పన్నమయ్యింది. ఇప్పటికైనా ప్రకృతి కరుణిస్తే మామిడి రైతు మామిడి దిగుబడి పై పెట్టుకున్న ఆశలు చిగురించే అవకాశం ఉంటుంది.

## అసంక్రమిత వ్యాదుల పర్యవేక్షణ లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే చేపట్టాలి

### ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్



పార్వతీపురం,మార్చి15, ప్రభాతవార్త

సకాలంలో అసంక్రమిత వ్యాదుల గుర్తింపు, నిర్ధారణ, పర్యవేక్షణ లక్ష్యంగా ఎన్.సి.డి సర్వే చేపట్టాలని జిల్లా ఎన్.సి.డి అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు అన్నారు. ఈ మేరకు సర్వే కు సంబంధించి ముఖ్యమైన సూచనలు చేశారు. ప్రస్తుత జీవనశైలి, ఆహారపు అలవాట్ల దృష్ట్యా అసంక్రమిత వ్యాదులైన రక్తపోటు, మధు మేహం, క్యాన్సర్ లక్షణాలను సకాలంలో గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని, ఇందుకు ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్.సి.డి4.౦ సర్వేను వైద్య సిబ్బంది పకడ్బందీగా చేపట్టి వ్యాధి లక్షణాలను గుర్తించి, త్వరగా నిర్ధారణ జరిగేలా చూడాలన్నారు. నిర్ధారణ అయిన దీర్ఘకాలిక రోగులకు సంచార చికిత్సా వైద్య శిబిరాల్లో ప్రతీ నెల పరీక్షలు జరిపి వారి ఆరోగ్యం తీరుపై పర్యవేక్షణ చేస్తూ, క్రమం తప్పకుండా మందులు వేసుకునేలా చూడాలన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే నిర్దేశించిన 25 శాతం బి.పి,14.4 శాతం షుగరు, 5శాతం నోటి క్యాన్సర్, 5 శాతం రొమ్ము క్యాన్సర్, 10 శాతం సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలను గుర్తించే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. ఎన్.సి.డి సర్వేపై ప్రతివారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా.ఎస్ భాస్కర రావు సమీక్షించి పి.హెచ్.సీల వారిగా ప్రగతి నివేదికలను పరిశీలించడం జరుగుతుందన్నారు. గృహ సంద ర్శన ద్వారా వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉత్సాహంగా ఉల్లాస్ పరీక్షలు నిర్వహణ - ఎంపిడివో రత్నం



రామభద్రపురం, మార్చి15,ప్రభాతవార్త

రామభద్రపురం మండలం ఈరోజు జరిగిన ఉల్లాస్ పరీక్షలలో అభ్యాసకులు అందరు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా రాసినట్లు ఎంపిడివో రత్నం చెప్పారు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసరం రామభద్రపురం మండలంలో 40 సెంటర్లలో 48 మంది ఇన్విజిలేటర్లు సహాయంతో 2511 మంది కి 2506 మంది ఉల్లాస్ పరీక్షలలో పాల్గొన్నారు ఎంపిడివో, ఏపీఎం వెలుగు శేషగిరి ఎమ్ఈవో తిరుమల ప్రసాద్ రావు ఎపివో ఎమ్జిఎన్ఆర్జిఎస్ వారి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది స్థానిక మారుతి కాలనీ, పూడి వీధి ముచర్ల వలస, బుసయవలస, పరీక్ష కేంద్రాలను విజిట్ చేసినట్టు చెప్పిరి. అభ్యాసకుల హాజరు, పరీక్ష రాసే విధానం పరిశీలించి సంతృప్తి పరచిరి అలాగే అన్ని పరీక్ష కేంద్రలు వెలుగు సిసిలు టీచర్స్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసాం అని చెప్పిరి.

